AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 223 | ఆదివారం 14, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# హస్తం గూటికి సంగారెడ్డి బీజేపీ ఇంచార్జ్ పులి మామిడి రాజు



సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :

ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీకి మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి పులి మామిడి రాజు హస్తం గూటికి చేరారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి చేరుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చేవారికి వెల్కమ్ చెబుతుందన్నారు.

# అయితే మోడీ.. తప్పితే ఈడీ

- పదేళ్లలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టారు
- పెట్రో, డీజిల్ ధరలు పెంచారు
- పార్టీలో చేరకుంటే కేసులతో బెదిరింపులు
- ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన బిజెపి
- తొలిసారి ఘాటు విమర్శలకు దిగిన కెసిఆర్

వార్తలు 6 లో



చేవెళ్ల, అక్షిత ప్రతినిధి :

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిడే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయని ఆయన ప్రజలను హెచ్చరించారు. బీజేపీ చరిత్ర మీరు చూడలేదా ..? ఒక్క మాట ఆలోచించాలి. ఈ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. మెడికల్ కాలేజీలు తెలంగాణకు మంజూరు చేయాలని నేను 100 ఉత్తరాలు రాశాను. ఒక్క కాలేజీ ఇవ్వలేదు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి. కేంద్రంలో ఉన్న చట్టం ప్రకారం ఒక రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉంటే అన్ని జిల్లాలకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలా మనకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలి.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం

- రూ.2లక్షల రుణమాఫీ.. రూ.500 బోనస్ ఏమైంది..?
- రేవంత్ సర్కారును ప్రశ్నించి హరీశ్‌రావు

ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు.

వార్త 2లో

# బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు

బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు.

వార్త 2లో





# ధాన్యం సేకరణలో శ్రద్ధలేని సిఎం రేవంత్

వివరాలు 2లో

తెలంగాణలో రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



# విలువల గురించి మాట్లాడడం కాదు..

వివరాలు 2లో

ముందు ఎమ్మెల్యేగా రాజీనామా చేయి కడియంకు మందకృష్ణ సవాల్

# రాజకీయంగా ఎదుర్కోలేక లీకు వార్తలు



కాంగ్రెస్ , బిజెపిల దుష్టపన్నాగం మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

తనను రాజకీయంగా ఎదుర్కునే సత్తా లేక మీడియాకు లీకులు ఇచ్చి, తప్పుడు వార్తలు రాయించి లబ్ది పొందాలని బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నిస్తున్న తీరు సిగ్గు చేటని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో పోటీ కూడా చేయని తనను ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్నట్టు కథలు అల్లి ప్రచారం చేయడం బట్ట కాల్చి మీద వేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు.

వార్త2లో



వివరాలు 2లో..

# సుప్రీం కోర్టులో 15న కేజ్రీవాల్ పిటిషన్ విచారణ

# బోగస్ ఓట్ల ఆరోపణపై స్పందించిన ఓవైసీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆరు లక్షల బోగస్ ఓట్లు ఉన్నట్లు బీజేపీ అభ్యర్థి కే మాధవీ లత ఆరోపించారు. ఆ ఆరోపణలను ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. ఓటరు జాబితా గురించి ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందులో తన పాత్ర ఏమీ లేదన్నారు. ఓటరు జాబితాలో కొత్త పేర్లను జోడించడం, తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం లాంటివన్నీ ప్రతి ఏడాది ఎన్నికల సంఘం చూసు కుంటుందన్నారు. ఈసీకి తానేమీ హెడ్‌ను కాదు అని ఓవైసీ అన్నారు. బోగస్ ఓట్లతో ఓవైసీ గెలుస్తారని మాధవీ లత కామెంట్ చేసిన నేపథ్యంలో ఓవైసీ స్పందించారు. బోగస్ ఓట్లు అంటే అది ఎన్నికల సంఘాన్ని అవమానించడమే అవు తుందని అన్నారు. ఇలా మాట్లాడి హైదరాబాదీ ఓటర్లను అవమానిస్తున్నారని, ఇక్కడ దళిత, వెనుకబడి, మైనార్టీ ముస్లింలు, క్రిస్టియన్ ఓటర్లు ఉన్నారని, అందరి ఓట్లతోనే ఎంఐఎం విజయం సాధిస్తోందన్నారు.



# బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

## ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.

# విలువల గురించి మాట్లాడడం కాదు..

## ముందు ఎమ్మెల్యేగా రాజీనామా చేయి

## కడియంకు మందకృష్ణ సవాల్

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి మండిపడ్డారు. మాటిమాటికి విలువల గురించి మాట్లాడే కడియం శ్రీహరిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. శ్రీహరికి విలువలు ఉంటే, విలువలతో కూడిన రాజకీయాలు చేయదలచుకుంటే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచావో ఆ పదవికి ముందు రాజీనామా చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఆ తర్వాతనే విలువల గురించి మాట్లాడాలని కడియం శ్రీహరికి మందకృష్ణ సూచించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఓటేయొద్దని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న మా దిగలకు ఒక్క లోక్‌సభ సీటు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఈ నెల 16 వరకు వేచి చూస్తామని, ఆతర్వాత 'గోబ్యాక్ కాంగ్రెస్' నినాదం ఎత్తుకుంటామని స్పష్టం చేశారు. ఆ పార్టీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని, తమతో బీసీ, మైనార్టీలు కూడా కలిసి రావాలని కోరారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని కాంగ్రెస్.. మాదిగలకు ఏదో చేస్తుందన్న నమ్మకం లేదని, పార్లమెంట్‌లో తమ గళాన్ని వినిపించేందుకు ఒక్క ఎంపీకి అవకాశం ఇవ్వనప్పుడు ఆ పార్టీకి ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు.

# షకీల్ కొడుకు రాహిల్‌కు బెయిల్

## నాటి పోలీసుల తీరుపై దర్యాప్తు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. రాహిల్‌కు మంజూరు చేసింది. అయితే, రాహిల్ బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ పోలీసులు హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో జూబ్లీహిల్స్‌లో 2022లో జరిగిన రోడ్డు ప్రమాదం కేసును కూడా రీ ఓపెన్ చేయనున్నారు. ఈ కేసు దర్యాప్తు చేసిన అప్పటి పోలీసు అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పంజాగుట్ట కేసుమాదిరిగానే.. జూబ్లీహిల్స్ కేసులోనూ రాహిల్‌ను తప్పించారు అప్పటి పోలీసులు. తనకు బదులుగా వేరే వ్యక్తిని డ్రైవర్‌గా పంపించాడు రాహిల్. ఇప్పటికే ఈ కేసులో చార్జిషీట్ సైతం దాఖలు చేశారు పోలీసులు. చార్జిషీట్లోనూ రాహిల్‌ను తప్పించే ప్రయత్నం చేశారు అప్పటి జూబ్లీహిల్స్ పోలీసులు. 2022 మార్చ్‌లో జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో కారు ప్రమాదం జరిగింది. ఈ ఘోర ప్రమాదంలో నెలల వయసున్న చిన్నారి ప్రాణాలు కోల్పోగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కేసు రీ ఓపెన్ చేశాక బాధితుల స్టేట్‌మెంట్‌ను పోలీసులు మరోసారి రికార్డ్ చేశారు. ఈ కేసు విచారణలో రాహిలే ప్రమాదానికి కారణం అని తేల్చారు. అయితే, జూబ్లీహిల్స్ కేసులో రాహిల్‌ను తప్పించిన అప్పటి పోలీసులపై చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి పోలీసులు ఈ వ్యవహారంలో ఎలాంటి స్టెప్ తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# సుప్రీం కోర్టులో 15న కేజ్రీవాల్ పిటిషన్ విచారణ

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సమర్థిస్తూ ఢిల్లీ హైకోర్టు వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంలో వేసిన పిటిషన్‌ను భారత సుప్రీంకోర్టు ఏప్రిల్ 15న విచారించనుంది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ జరపనుంది. ఎక్సైజ్ పాలసీ కేసులో మనీలాండరింగ్ విచారణకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ నెల రోజుల క్రితం అరెస్టు చేసింది. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఆయనకు నిరాశే ఎదురైంది. సీఎం అరెస్టును సమర్థించేందుకు ఈడీ వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. అరెస్టు విషయంలో దర్యాప్తు సంస్థను నిందించలేమని పేర్కొంది. మనీలాండరింగ్‌పై ఈడీ ఆధారాలు చూపించిందని, 2022 గోవా ఎన్నికలకు రూ.45 కోట్లు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని పేర్కొంది. తాజాగా కోర్టు ఆయనకు ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంను ఆశ్రయించారు.

# జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం

## పంట దెబ్బతిందని అన్నదాతల ఆందోళన

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచాయి. ఉదయం నుంచి జిల్లా అంతటా వర్షం పడింది. అయితే అకాల వర్షాల వర్షంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటకు నష్టం కలిగిందని వాపోయారు. బాన్సువాడ, బీర్కూరు మండల కేంద్రంలోని మార్కెట్‌లో రైతులు పంటను ఆరబెట్టగా వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. అకాల వర్షాలతో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిముద్దయింది. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందోళ చెందుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతలను ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో కూడా శనివారం ఉదయం వర్షం కురిసింది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం

## రూ.2లక్షల రుణమాఫీ.. రూ.500 బోనస్ ఏమైంది..?

## రేవంత్ సర్కారును ప్రశ్నించి హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమి లేదని.. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఏమ య్యాయన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందన్నారు. మాయమాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసునన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. దౌల్తాబాద్‌కు వచ్చేటప్పుడు మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడానని, వడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయారని తెలిపారు. మహాలక్ష్మి ద్వారా రూ.2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారన్నారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసిన పీ వెంకట్రామరెడ్డి అందరికీ సుపరిచితుడేనని, ఇక్కడి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం పోషించారన్నారు. గతంలో దుబ్బాకలో అనాథలు రాధారాధికలకు అండగా ఉండి.. విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు. ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థికి ఘన విజయం అందిద్దామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే మొదటి నుంచి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్‌రావు అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు. జిల్లా నుంచే కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థికి ఆ పార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. మాయ మాటలు చెప్పే రఘునందన్‌ను రెండుసార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు.

# ధాన్యం సేకరణలో శ్రద్ధలేని సిఎం రేవంత్

## తెలంగాణలో రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస.. ధాన్యం సేకరణ మీద లేదు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కరప్షన్ పార్టీ అని జీవన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డిది స్కీమ్‌ల పాలన కాదు అని స్కామ్‌ల పాలన అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ 7,429 కొనుగోలు కేంద్రాలు పెడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి 5 వేల దాకా మాత్రమే పెట్టారు. దీంతో రైతులు ఆగమై పోతున్నారు. ధన సేకరణ మీద పెట్టిన దృష్టి ధాన్యం సేకరణ మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టడం లేదు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ. ఫాదర్ ఆఫ్ ద కరప్షన్ పార్టీ ఏదంటే అది కాంగ్రెస్ పార్టీనే అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి 420 స్కీములు డిసెంబర్ 9 కే ఇస్తామని చెప్పి డైవర్ట్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇంకో 25 పథకాలు ఇస్తామని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు మరిచిపోయేలా రేవంత్ చేష్టలు ఉన్నాయి. రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి పేరిట ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగింది. 35 లక్షల మెట్రిక్ టన్నులు అమ్ముకున్నారు. రూ. 2183 మద్దతు ధర ఉంటే రూ. 1900 కే అమ్మారు. ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు అమ్మారు. ఈ గ్లోబల్ టెండర్లు ఆంధ్రవాళ్లకు వచ్చినయి. ఈ గ్లోబల్ టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల వాటా ఎంతో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ వడ్ల స్కామ్ మీద సీబీఐ, ఈడీ సుమోటోగా కేసు నమోదు చేసి ఎంక్వైరీ వేయాలన్నారు జీవన్ రెడ్డి. దీని మీద మేం కూడా సీబీఐ ,ఈడీకి లెటర్ రాస్తామన్నారు. బీజేపీ కూడా దీని మీద నోరు మెదపడం లేదు బీజేపీ వాళ్ళ వాటా కూడా ఎంతో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వడ్లు కొన్నాం. కానీ రేవంత్ రెడ్డి రౌడీయిజం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో, దేశంలో అప్రకటిత ఎమ్జర్గ÷న్సీ కొనసాగుతోంది. హస్తం అంటే అవినీతి నేస్తం అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విరుచుకుపడ్డారు. రంజిత్ రెడ్డి చప్రాసీ ఉద్యోగానికి కూడా పనికిరాడు అని తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసింది. కోళ్లు, గుడ్లు అమ్ముకునే రంజిత్ రెడ్డిని తీసుకొచ్చి ఎంపీని చేశారు కేసీఆర్. ఆయన జీవితంలో చప్రాసీ కూడా కాలేడు. ఆ ఉద్యోగానికి కూడా పనికిరాడు. నువ్వే నా గురువు, నువ్వే నా ఫాదర్ అని రోజు కేసీఆర్‌కు చెప్పేవాడు. నా కన్న తండ్రి కంటే కేసీఆరే గొప్ప అని చెప్పాడు. అక్రమాస్తులను కాపాడుకునేందుకే రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. విశ్వాస ఘాతకుడు రంజిత్ రెడ్డి. ఈయన డాక్టర్ రంజిత్ రెడ్డి కాదు.. కోళ్లకు సూదులిచ్చే డాక్టర్ రంజిత్ రెడ్డి. కోళ్ల దాణా అమ్మి.. 300 ఎకరాల భూములు గుంజుకున్నాడు. చాలా మందిని మోసం చేసిండు.. ఆ జాబితా కూడా త్వరలోనే బయటపెడుతాను. చేవెళ్ల ఆయన ఊరు కాదు. కరీంనగర్‌లో పుట్టిండు.. వరంగల్‌లో బతికిండు. హైదరాబాద్‌లో కోళ్ల దుకాణం పెట్టాడు. ఆయనకున్న ఆస్తులను అఫిడవిట్‌లో పొందుపరచలేదు. కేసులు పెడుతారని భయపడి కాంగ్రెస్‌లోకి వెళ్లారు. ఇవాళ ఎలాగైతే కేసీఆర్‌ను మోసం చేసిండో.. రేపు రేవంత్‌ను కూడా అలాగే మోసం చేస్తాడు అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక లీకు వార్తలు

## కాంగ్రెస్ , బిజెపిల దుష్టపన్నాగం

## మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విమర్శ

**మెదక్, అక్షిత ప్రతినిధి :**

తనను రాజకీయంగా ఎదుర్కునే సత్తా లేక మీడియాకు లీకులు ఇచ్చి, తప్పుడు వార్తలు రాయించి లబ్ది పొందాలని బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నిస్తున్న తీరు సిగ్గు చేటని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో పోటీ కూడా చేయని తనను ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్నట్టు కథలు అల్లి ప్రచారం చేయడం బట్ట కాల్చి మీద వేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఓటమి తప్పదని గ్రహించి రెండు పార్టీలు చేతులు కలిపి తనను ఓడించాలని దుష్ట పన్నాగం పన్నుతున్నాయన్నారు. సిద్దాంతాలు, విలువలు గాలికి వదిలి ప్రజల్ని మభ్యపెట్టే స్థాయికి దిగజారాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా, కలెక్టర్‌గా ప్రజలకు నిజాయతీగా సేవలు అందించానని చెప్పుకొచ్చారు. ప్రజా సేవకుడిగా ఇంకా ఎక్కువ సేవలు అందించడానికి ప్రత్యక్ష రాజకీయంలోకి వచ్చానని వెల్లడించారు. పేద విద్యార్థులకు విద్య అందించేందుకు, స్కిల్ డెవలపమెంట్ కార్యక్రమాల కోసం వంద కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు ప్రకటించానని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి సేవలు అందిస్తా అని మాట ఇచ్చానన్నారు. తాను ఓట్ల కోసం అబద్దాలు చెప్పే వ్యక్తిని కాదని... నీచ రాజకీయాలు చేసే వ్యక్తిని కాదున్నారు. ఈ విషయం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలందరికీ తెలిసిందే అని చెప్పుకొచ్చారు.

# ముస్లిం మైనార్టీల్లో మార్పు

## కాంగ్రెస్‌కు అనుకూలంగా నిర్ణయాలు

## మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బహిర్గతం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: ఆయా రాం గయా రాంల వ్యవహారాలను పక్కనపెడితే తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంటోంది. అదే ముస్లింల వైఖరిలో వస్తున్న మార్పు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ముస్లింలు కేసీఆర్‌కు అండగా ఉంటూ వచ్చారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీకి ప్రగతి భవన్ తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉండేవి. అయితే ఇప్పుడు ముస్లింల వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపించింది. ఇందుకు ప్రధాన కారణం బీజేపీని వ్యతిరేకించడమే. కర్ణాటకలోని ముస్లింలు అంతా ఏకతాటిపైకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ వైపు నిలబడ్డారు. ఫలితంగా జేడీఎస్‌కు పరాభవం ఎదురైంది. మిగతా రాష్ట్రాలలో మాదిరి కర్ణాటకలో కూడా ముస్లింల ఓట్ల ఆధారంగా పోటీ చేయాలనుకున్న మజ్లిస్ అధినేత ఒవైసీని కర్ణాటకలోని ముస్లిం మత పెద్దలు ప్రతిఘటించారు. ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నాలను సహించబోమని తేల్చి చెప్పారు. దీంతో కర్ణాటక ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ పోటీ చేయకుండా ఉండిపోవాల్సి వచ్చింది. ఈ పరిణామాలను గమనించిన తెలంగాణలోని ముస్లింలు కూడా జాతీయ స్థాయిలోగానీ, రాష్ట్ర స్థాయిలోగానీ కాంగ్రెస్‌కు అండగా నిలవాలన్న అభిప్రాయానికి వచ్చినట్టు వివిధ పరిశీలనల్లో వెల్లడైంది. దీనికితోడు బీజేపీతో భారతరాష్ట్ర సమితి లోపాయికారీ అవగాహన కుదుర్చుకుందన్న అభిప్రాయం బలపడుతుండటం తో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్‌కు అనుకూల నిర్ణయం తీసుకున్నారు. ముస్లిం మైనారిటీల్లో వస్తున్న ఈ మార్పును బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కూడా గమనిస్తున్నారు. తమ సర్వేలలో కూడా ఈ విషయం స్పష్టమవుతోందని వారు అంగీకరిస్తున్నారు. భారతీయ జనతా పార్టీతో లోపాయికారీ ఒప్పందం కుదిరిందన్న ప్రచారం తమ కొంప ముంచచిందని ఆందోళన చెందుతున్నారు. ముస్లింలలో వస్తున్న ఈ మార్పు అక్కడితో ఆగకుండా క్రైస్తవులకు కూడా విస్తరిస్తుందని బీఆర్ఎస్ ముఖ్యులు భయపడుతున్నారు. 2014, 2018 ఎన్నికల్లో తమకు అండగా ఉన్న ఈ రెండు వర్గాలూ దూరం కావడం వల్లనే అధికారం కోల్పోయామని అంగీకరించారు. ఈ పరిణామాలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. ప్రస్తుతానికి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీని అదను చూసి దెబ్బకొట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కొన్ని అస్త్రాలను సిద్ధం చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లో వస్తున్న మార్పును గమనిస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం భరోసాగా ఉన్నారు. గ్రామాల్లో తమ పార్టీ బలంగా ఉందని ఇప్పటిదాకా భావించామని, ఇప్పుడు తాము చేయించుకుంటున్న సర్వేలలో ఆ పరిస్థితి లేదని, గ్రామాలలో కూడా వ్యతిరేకత పెరుగుతున్నట్టు స్పష్టమవుతోందని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కారణాలు ఏమైనా కేసీఆర్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్నదన్న మాట నిజం. రాజకీయ వాతావరణం అనుకూలంగా ఉన్నప్పటికీ రాష్ట్ర కాంగ్రెస్‌లో గొడవలు ఏర్పడకుండా కాంగ్రెస్ కూడా కఠినంగానే ఉంటోంది. సోనియాగాంధీ ప్రత్యేకంగా దృష్టి సారించడంతోపాటు రాహుల్ గాంధీ,ప్రియాంకా గాంధీలకు తగిన సూచనలు చేస్తున్నారు. తెలంగాణలో పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నందున అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకు వెళ్లగలిగితే పార్లమెంట్ ఎన్నికల్లోనూ విజయం సాధించగలమని భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తరవాత కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకొంటున్నది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పెద్దల వ్యూహాలు ఏ విధంగా ఉండబోతున్నాయో చూడాలి. సీమాంధ్రులు, ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ వెంట నడిచారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్, భూ దందాలు బయటపడుతున్నాయి. ఈ క్రమంలో పలు స్థానాలలో గెలుపోటములను ప్రభావితం చేయగలరు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ఆ వర్గం ఏ వైఖరి తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. కమ్యూనిస్టులు కూడా కాంగ్రెస్ వెంటే ఉండడంతో విజయం సునాయాసం అవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే బిజెపి ఎలా ఢీకొంటారన్నదే ముఖ్యం.



# కడియం కు రాజకీయ నైతిక విలువలు ఉంటే రాజీనామా చేసి మళ్ళీ గెలువాలి ..మంద కృష్ణ మాదిగ

**వరంగల్, అక్షిత బ్యూరో:**




కడియం శ్రీహరి రాజకీయం విలువలు లేని రాజకీయాలు నడుపుతున్నారని స్వార్థపూరితమైన రాజకీయాలు చేస్తున్నారని మళ్ళీ తనే విలువలు గల వ్యక్తిని చెప్పి బాకాలు ఊదుకుంటున్నాడు కడియం శ్రీహరికి వరంగల్ ప్రజలు గుణపాఠం నేర్పవలసిన అవసరం ఉన్నదని పార్టీ మారిన వ్యక్తి రాజీనామా చేయలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. హనుమకొండ లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కోసమే తన కుటుంబం కోసమే రాజకీయాలు చేస్తుంటాడని తానే విలువలు గల నాయకుడని అంటుంటాడని ఆయన అన్నారు తనకు తానే భజన చేసుకుంటాడని తెలిపారు. నేను అడుగుతున్న సూటిగా మీకు విలువలు ఉంటే విలువలు గల రాజకీయం చేస్తుంటే మీరు ఏ పార్టీ నుంచి అభ్యర్థిగా గెలిచావు ఆతదుపరి ఏ పార్టీలో చేరావు, బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచినావు ఆపార్టీ ద్వారా పొందిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి విలువల గురించి మాట్లాడాలని ఆయన కడియం ను సూటిగా ప్రశ్నించారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రస్తుతం నీ పార్టీ కాంగ్రెస్ లో ఉన్న రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకోవాలి ఈటల రాజేందర్ ని ఆదర్శంగా తీసుకో. నీకు దమ్ము ధైర్యం ఉంటే విలువలు ఉంటే వాళ్ళని ఆదర్శంగా తీసుకొని కారణాలు ఏమైనా కేసీఆర్ ఓడించే ప్రయత్నంలో ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో చేరితే తాను గెలిచిన పార్టీ నుంచి మరో పార్టీల చేరినప్పుడు ఆ పార్టీ ద్వారా పొందిన పదవులకు రాజీనామా చేసి మునుగోడులో పోటీ చేసిన నైతిక విలువలు గల వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. హుజురాబాద్ నుంచి ఈటెల రాజేందర్ టిఆర్ఎస్ లో ఉండి టిఆర్ఎస్ తోనే గెలిచిన ఈటల రాజేందర్ తాను పార్టీ మారాలనుకున్నప్పుడు ముఖ్యంగా కేసీఆర్ గతంలో రాజన్నను అవమానపరిచి బర్తరఫ్ చేసినప్పుడు ఈటలు రాజేందర్ కూడా బర్తరఫ్ చేస్తే తన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడం కోసం తన వ్యక్తి త్వాన్ని చాటుకోవడం కోసం టిఆర్ఎస్ పార్టీలో ఉండలేని పరిస్థితులు వచ్చినప్పుడు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారని అన్నారు,. కడియం శ్రీహరికి వ్యక్తిత్వం ఉంటే నీవు విలువల గల రాజకీయ నాయకుడైతే నువ్వు ఎందుకు పారిపోతున్నావని నీకేం వ్యక్తిత్వం ఉన్నది ముందుగా రాజీనామా చేయాలిని మంద కృష్ణ డిమాండ్ చేశారు. . తాను వ్యక్తిగత రాజకీయాలు చేయడం లేదని అందరూ బాగు కోసమే రాజకీయాలు చేయడం జరుగుతుందని అన్నారు నాకు తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ అభ్యర్థులుగా పదవులు ఇస్తామన్నారని తాను వద్దనుకున్నామని అన్నారు. తాను నైతిక విలువలతో గర్వంగా బతుకుతాను అని అన్నారు ఎమ్మార్పీఎస్ లో పనిచేసిన వారు ఏ పార్టీలో ఉన్న వారిని ప్రోత్సహించుకున్నామని అన్నారు. మాదిగలకు ద్రోహం చేస్తున్న వ్యక్తి కడియం శ్రీహరి అని అన్నారు కడియం శ్రీహరీ మాదిగలకు ద్రోహం చేశారని టికెట్ ఇవ్వాలనుకుంటే మీ చేతిలో ఓడిపోయిన ఇందిరకు ఇప్పించేవాడివే కదా ఎందుకు ఇప్పి ఇప్పించలేదని ఆయన ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ మూడు కుటుంబాలకే మేలు చేసిందని మాదిగలకు మీరు చేయలేదని అన్నారు. మూడు కుటుంబాల కోసం మాదిగలను ద్రోహం చేసిందని అన్నారు కడియం శ్రీహరి కుటుంబం వివేక్ కుటుంబం మల్లు భట్టి విక్రమార్క కుటుంబంకు ఈ మూడు కుటుంబాలు మాదిగ జాతికి ద్రోహం చేసిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో మూడు పార్లమెంట్ సీట్లలో కంటోన్మెంటు ఉప ఎన్నికల్లో మాదిగలకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ చేసిందని అన్నారు షెడ్యూల్ కులాలలో మాదిగలు లేనట్టుగా చేస్తున్నారని షెడ్యూల్ కులాలలో మాదిగలు లేరని ఈ కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఇది న్యాయమేనా అనే సూటిగా కాంగ్రెస్ ఉన్నతశ్రేణి నాయకులను ప్రశ్నించారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక సహాయం



**కల్వకుర్తి,అక్షిత ప్రతినిధి :**

తలకొండపల్లి మండలం మాదాయి పల్లి గ్రామానికి చెందిన కడ్తాల్ బాల్ నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000 వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరంజ్యోతి,రామస్వామి ,శంకరయ్య, మైసయ్య ,యాదయ్య , పర్శరములు ,రమేష్ ,వినోద్ కుమార్ ,శ్రీశైలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ గురుకుల కాలేజీల్లో అడ్మిషన్ల దరఖాస్తు గడువు ఈ నెల15 వరకు పెంపు




**అక్షిత ప్రతినిధి, నాగార్జునసాగర్ :**

బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు గడువు ఈనెల15వ వరకు పొడిగించారని నాగార్జునసాగర్ బీసీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే రవీంద్ర చారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల డిగ్రీ కళాశాలలో 2024 – 25 విద్యా సంవత్సరానికి డిగ్రీ ఫస్ట్ ఇయర్ వివిధ కోర్సులకు ప్రవేశ పరీక్ష కొరకు చివరి తేది ఈనెల15వతేదీ వరకు పొడిగించబడినది ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరము పరీక్షలు వ్రాసిన విద్యార్థులు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.ప్రవేశ పరీక్ష ఈనెల 28వ తేదీన నిర్వహించ బడుతుందని అన్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా



మెరుగైన విద్య,భోజన వసతితో పాటు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,రికార్డు మరియు యూనిఫామ్స్ మెదలైన సదుపాయాలు కల్పిస్తారని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# తాగునీటి ఇబ్బందులు ఉండొద్దు





## ప్రణాళిక బద్ధంగా చర్యలు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు.శనివారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తాండూరు సమీపంలోని కాగ్నా నది నుండి త్రాగు నీరు అందించే పంప్ హౌస్ నుజిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో అధికారులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.కాగ్న నది ఇంటెక్ వెల్ నుండి కొడంగల్ , యాలాల మండలంలోని గ్రామాలకు మంచి నీరు 2.5 ఎంఎల్డి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. నీటి స్వచ్ఛతను తెలుసుకోవడానికి వీలుగా ప్రతి గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులు, 14708 సింగల్ ఫేస్ , 5 హెచ్పి పంపుసెట్లు, 605 మంచినీటి బావులు, 662 కిలోమీటర్ల ఇంట్రా పైప్ లైన్ మరమ్మతులు స్పెషల్ డ్రైవ్ కింద అవును నువ్వు చెప్పడానికి జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు 3.54 కోట్ల నిధులను మంజూరు చేయగా ఈ నిధులతో 1044 పంపు సెట్లు 495 చేతిపంపులకు మరమ్మత్తులు చేయించామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23975 గ్రామాలకు 37002 ఓహెచ్ఎస్ఆర్ ల ద్వారా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీటిని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పది రోజులకు ఒకసారి ఓహెచ్ఎస్ఆర్ క్లోరినేషన్ చేసి పరిశుద్ధమైన మంచినీటిని ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన వివరించారు.తదనంతరం పరిగి మండలం రాఘవపూర్ 135 ఎమ్.ఎల్.డి నీ సందర్శించి ఏఏ గ్రామాలకు త్రాగునీరు చేరుతున్న విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటనలో మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ చెన్నారెడ్డి, ఎస్ఈ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## జహాంగీర్ ను గెలిపించి రామన్నపేట నియోజకవర్గాన్ని పునర్నిర్మించుకుందాం- సిపియం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి యండి జహాంగీర్ కు అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని సిపియం పట్టణ కార్యదర్శి గాదె నరేందర్ కోరారు. రామన్నపేట పట్టణ కేంద్రంలో సిపియం శాఖ ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థిస్తూ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల పక్షాన పక్షాన ముప్పై సంవత్సరాలుగా నిరాటంకంగా ఉద్యమిస్తున్న జహంగీర్ ను పార్లమెంటుకు పంపించాలన్నారు .రామన్నపేట గతంలో పాత నియోజకవర్గంగా ఉండి ప్రస్తుతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది. పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తుంది. జహాంగీర్ ను గెలిపిస్తే రామన్నపేట నియోజకవర్గాన్ని పునర్నిర్మిస్తారని ఈ ప్రాంత ప్రజల సమస్యలు రూపుమా పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యులు మామిడి వెంకట్ రెడ్డి,కందుల హనుమంతు,బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు నాయకులు బావండ్లపల్లి సత్యం,బోళ్ళ వెంకన్న,రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నర్సంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగంగా ముందుగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల వివరాలతో పాటు పెండింగ్ కేసులు, స్టేషన్ పనితీరును పోలీస్ కమిషనర్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న నర్సంపేట రూరల్ ఇన్స్ స్పెక్టర్ రాజగోపాల్ ను అడిగి తెలుసుకున్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ పి. ప్రావీణ్య




**వరంగల్, అక్షిత బ్యూరో:**

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ పి. ప్రావీణ్య కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, సహాయ అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి,హన్మకొండ, వరంగల్ జిల్లాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు రవీందర్, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి...సైబర్ క్రైమ్ ఎసిపి విజయ్ కుమార్



**వరంగల్ , అక్షిత బ్యూరో :**


బాలల హక్కులు సైబర్ మోసాలపై సమాజం లోని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ ఎవిపి విజయ్ కుమార్ అన్నారు, శనివారం ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో అడ్వకసి యాక్షన్ అండ్ ఎస్ఆర్హెచ్ఆర్ పై యూత్ అడ్వకేట్స్ కు నిర్వహించిన అవగాహన సదస్సు అసుంత భవన్ లోసంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎసిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోన్ కు అలవాటుపడి ఆన్లైన్ గేమ్స్, ఇతర ఆప్లను డౌన్లోడ్ చేసుకొని అనేక సమస్యలలో చిక్కుకుంటున్నరని మనకు తెలియని లేదా అపరిచిత వ్యక్తులు పంపే లింక్ లు క్లిక్ చేసి మోసపోవద్దని సూచించారు.మనల్ని మాటలతో మురిపించి ఓటిపి చెప్పమని బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేస్తారని, సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు,శాయంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక,చిల్డ్రన్ ఇండియా ఫౌండేషన్ శుభ్రత ఎఫ్ ,ఎం,ఎం సంస్థ ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, ఎస్ ప్రవీణ్ కుమార్,ఎస్ భాస్కర్, పోలీసు శాక నుండి ఎస్సై లు మల్లేశం, ఫసియుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**సంపాదకీయం...**

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి




ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమయంలోనే ఒకవైపు 18వ సాధారణ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇతర బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యానాలు గమనిస్తే 2029 నాటికి ఈ రాజ్యాంగాన్ని కొనసాగిస్తారా? మౌలిక మార్పులు చేస్తారా? అనే చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో ప్రధాన మంత్రి స్వయంగా 'ఈ పదేళ్లు మీరు చూసినది ట్రైలర్ మాత్రమే, అసలు సినిమా రాబోయే కాలంలో చూస్తారు' అనటం అనేక అనుమానాలకు తావిస్తున్నది. రాబోయే కాలంలో రాజ్యాంగ మార్పులు ఉంటాయనే అంశం ఆయన మాటల్లో ధ్వనించింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకుడు అనంత కుమార్ హెగ్డే మాట్లాడుతూ బిజెపికి ఎన్నికలలో 400 స్థానాలు లభిస్తే లౌకిక విధానాన్ని రాజ్యాంగం నుంచి తొలగించడంతో పాటు రాజ్యాంగాన్ని సమూలంగా మార్పులు చేస్తామని చెప్పటం బిజెపి, సంఘ్పరివార్ ఆలోచనా విధానాన్ని తెలుపుతున్నది.

### సర్వోన్నతమైన భారత రాజ్యాంగం

భారత రాజ్యాంగ పరిషత్ దాదాపు 3 సంవత్సరాలపాటు కృషి చేసి రాజ్యాంగాన్ని రూపొందించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో ముసాయిదా కమిటీ 60 రాజ్యాంగాలను తులనాత్మక అధ్యయనం చేసి రూపొందించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న ఆమోదించింది. భారతదేశంలోని 'భిన్నత్వాన్ని' కాపాడవలసిన బాధ్యత రాజ్యాంగంపై వున్నదని డాక్టర్ అంబేద్కర్ 75 ఏళ్ల క్రితమే పేర్కొన్నారు. ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు గ్రాన్‌విల్లే ఆస్టిన్ 'భారత రాజ్యాంగాన్ని భారత ప్రజల చిరకాల స్వప్నం'గా వర్ణించాడు. రాజ్యాంగ నిర్మాతలు పీఠికలో రాజ్యాంగ లక్ష్యాలను, ఆదర్శాలను పొందుపరచటమే కాక ప్రాథమిక హక్కులను రాజ్యాంగం మూడవ భాగంలో, ఆదేశిక సూత్రాలను రాజ్యాంగం నాల్గవ భాగంలో చేర్చారు. ప్రాథమిక హక్కుల ద్వారా ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, ఆదేశిక సూత్రాల ద్వారా సంక్షేమ రాజ్యస్థాపన జరగాలనీ అంబేద్కర్ ముసాయిదా కమిటీ సభ్యులు భావించారు. గత 75 ఏళ్లుగా దాదాపు 105 రాజ్యాంగ సవరణల ద్వారా, ఆ రాజ్యాంగంలో అనేక మార్పులు, చేర్పులు జరిగినప్పటికీ భారతదేశ 'భిన్నత్వాన్ని' కాపాడడంలో, దేశ సమగ్రత కొనసాగటంలో రాజ్యాంగం ముఖ్య పాత్ర పోషించింది. ఇప్పుడీ రాజ్యాంగంపైనే దాడి జరుగుతున్నది.

### మౌలిక స్వరూపానికి ముప్పు

1973లో ప్రఖ్యాతి చెందిన కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు జస్టిస్ వై.వి.చంద్రచూడ్ నాయకత్వాన గల ధర్మాసనం 'రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని' (బేసిక్ స్ట్రక్చర్) వివరించింది. గత 5 దశాబ్దాలుగా కేశవానంద భారతి కేసు ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని వివరిస్తూ 'ఫెడరలిజం, సెక్యులరిజం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, స్వతంత్ర న్యాయవ్యవస్థ' మొదలగు అంశాలను పేర్కొన్నది. గత 50 ఏళ్లుగా సుప్రీంకోర్టు అనేక తీర్పులలో 'మౌలిక స్వరూపాన్ని' తిరిగి పేర్కొన్నది. ఇప్పుడు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ముప్పు ఏర్పడే పరిస్థితులను నరేంద్ర మోడీ ప్రభుత్వం సృష్టిస్తున్నది.

### రాజ్యాంగ వ్యవస్థలపై దాడి

గత పదేళ్లుగా రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తూ, వాటిని నిర్వీర్యం చేయటానికి ప్రయత్నం జరుగుతున్నది. మాంటెస్క్యూ ప్రతిపాదించిన అధికార పృథక్కరణ సిద్ధాంతం ప్రకారం కార్యనిర్వాహక వర్గం, శాసన నిర్మాణ శాఖ, న్యాయశాఖలు వేటి పరిధిలో అవి పని చేస్తూ, స్వతంత్రంగా వుంటూ సమన్వయంతో పని చేస్తూ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి. కాని ఆచరణలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్యనిర్వాహకవర్గం ఆధిక్యత ధోరణి కనబరుస్తూ శాసన నిర్మాణ శాఖకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. పార్లమెంట్ సమావేశాలు సక్రమంగా నిర్వహించకపోవడం, సమావేశాలకు ప్రధాని ఎక్కువ రోజులు హాజరు కాకపోవటం, పార్లమెంట్ సమావేశాలు అవుతుండగా ప్రధాన మంత్రి విదేశీ పర్యటనలకు వెళ్లడం జరుగుతున్నది. పార్లమెంట్‌లో బిల్లులపై సమగ్ర చర్చ జరగడం లేదు. మూడు వ్యవసాయ చట్టాలు ఆమోదించిన తీరే దీనికి నిదర్శనం. బిల్లులను సెలక్ట్ కమిటీలకుగాని, స్టాండింగ్ కమిటీలకు గాని నివేదించటం లేదు.అనేక రాజ్యాంగ సంస్థలను తమ చెప్పుచేతలలో పెట్టుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజ్యాంగంలో 324వ నిబంధన ప్రకారం నియమించే ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల కమిషనర్‌లను నియమించే ప్రక్రియను ఇటీవల పూర్తిగా మార్పు చేసి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియామక కమిటీ నుంచి తొలగిస్తూ చట్టసవరణ చేశారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకం, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ నియామకాలలో సంఘ్ పరివార్ భావజాలం వున్నవారిని నియమిస్తున్నారు. యు.జి.సి, ఎన్.సి.ఇ.ఆర్.టి వంటి విద్యాపరమైన సంస్థలన్నీ తమ స్వయం ప్రతిపత్తిని కోల్పోయాయి.

### సామాజిక న్యాయం అవసరం లేదా?

రాజ్యాంగ నిర్మాతలు పీఠికలో ప్రజలందరికీ 'సామాజిక న్యాయం' జరగాలని పేర్కొన్నారు. దీని కోసం రాజ్యాంగంలో అనేక అంశాలు పొందుపరిచారు. రాజ్యాంగం 5,6 షెడ్యూళ్లలో గిరిజనుల కోసం అనేక రక్షణలు కల్పించారు. షెడ్యూల్డ్ ప్రాంత ప్రజలకు అనేక హక్కులు ఇచ్చారు. రాజ్యాంగంలోని 16వ భాగంలో షెడ్యూల్ కులాలకు, తెగలకు, వెనకబడిన తరగతులకు రాజకీయ, విద్య, ఉద్యోగాలకు సంబంధించిన రిజర్వేషన్లు కల్పించారు.

# బంగారం రూ.75వేలు..! కొనడం కష్టమే..



**న్యూఢిల్లీ :**

బంగారం ధర రాకేట్ కంటే వేగంగా పెరుగుతోంది. సామాన్యుడు కొనలేని స్థాయికి చేరింది. పది గ్రాముల బంగారం ధర పన్నులతో కలుపుకుని ఏకంగా రూ.75వేల మార్క్‌ను తాకింది. ఒక్క పూటలోనే వెయ్యి రూపాయలు పెరిగింది. వెండి గ్రాము ధర రూ.900కు ఎగిసింది. గుడ్ రిటర్న్స్ ప్రకారం.. శుక్రవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1,090 పెరిగి రూ.73,310కు చేరింది. 22 క్యారెట్ల ధర రూ.1,000 ఎగిసి రూ.67,200 వద్ద నమోదయ్యింది. దీనికి 3 శాతం జిఎస్‌టి అదనం. కిలో వెండిపై రూ.1,500 పెరిగి రూ.90,000గా నమోదయ్యింది.అంతర్జాతీయంగా పసిడికి గిరాకీ పెరగడంతో ధరలు ఎగుస్తున్నాయని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు (32 గ్రాములు) బంగారం ధర 2,388 డాలర్ల వద్ద నమోదవుతోంది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై దాడికి ప్రతీకారంగా ఎప్పుడైనా ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయొచ్చున్న వార్తలు పసిడికి మరింత డిమాండ్‌ను పెంచింది.

# ఫిబ్రవరిలో ఐఐపి 5.7 శాతం

**న్యూఢిల్లీ :**

ప్రస్తుత ఏడాదిలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి)5.7 శాతానికి పెరిగిందని గణంకాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇంతక్రితం జనవరిలో 3.8 శాతంగా చోటు చేసుకుంది. 2023 ఇదే ఫిబ్రవరిలో 6 శాతం వృద్ధి నమోదయ్యింది. 2023 అక్టోబర్‌లో రికార్డ్ స్థాయిలో 11.9 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. 202324 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో పారిశ్రామికోత్పత్తి సూచీ 5.9 శాతానికి చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 5.6 శాతం పెరుగుదల చోటు చేసుకుంది.



# మార్చిలో 4.85 శాతంగా రిటైల్ ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ :**

ఈ ఏడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 4.85 శాతంగా నమోదయ్యిందని కేంద్ర గణంకాల శాఖ తెలిపింది. ఇంతక్రితం మాసం ఫిబ్రవరిలో 5.09 శాతంగా ఉందని పేర్కొంది. గడిచిన నెలలో పట్టణ సిపిఐ 4.14 శాతంగా, గ్రామీణ ద్రవ్యోల్బణం 5.45 శాతంగా నమోదయ్యింది. ఆహార ద్రవ్యోల్బణం 8.66 నుంచి 8.52 శాతానికి దిగి వచ్చింది. దేశంలో ద్రవ్యోల్బణం తగ్గుతున్నప్పటికీ.. ఇప్పటికీ నిర్దేశిత 4 శాతం ఎగువనే నమోదవుతోందని ఇటీవల ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. రెండేండ్ల క్రితం 2022 ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 7.8 శాతం గరిష్టానికి ఎగిసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాధారణ వర్షపాతం నమోదైతే రిటైల్ ద్రవ్యోల్బణం 4.5 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది.

# టిసిఎస్‌లో భారీగా తగ్గిన ఉద్యోగులు

## గతేడాది 13వేల మందికి కోత..!

## క్యూ4లో రూ.12,435 కోట్ల లాభాలు

**న్యూఢిల్లీ :**

దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 1,759 ఉద్యోగులు తగ్గారు. గడిచిన 202324 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఉద్యోగుల్లో 13,249 మంది మేర తగ్గారు. ఆ మొత్తం మంది మానేశారా..? లేకా తొలగించారా అనేది స్పష్టత లేదు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల సంఖ్య నికరంగా 22,600 పెరగడం విశేషం. తాజా గణాంకాల ప్రకారం మార్చి 31 నాటికి టిసిఎస్‌లో 6,01,546 మంది ఉద్యోగులున్నారు. మొత్తం సిబ్బందిలో 35.6 శాతం మహిళలు కాగా.. 152 దేశాలకు చెందినవారు ఉన్నారని టిసిఎస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సిఒఒ) ఎన్ గణపతి సుబ్రమణియన్ తెలిపారు. ఉద్యోగుల వలసల రేటు 12.5 శాతానికి తగ్గిందని టిసిఎస్ చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన పనితీరు కనబరిచిన వారికి రెండంకెల ఇంక్రిమెంట్ ఉంటుందని ఆయన వెల్లడించారు. గతేడాది కొత్త నియామకాలు 6,333కు తగ్గాయి. నాలుగో త్రైమాసికంలో కేవలం 821 మంది కొత్త ఉద్యోగులను మాత్రమే తీసుకుంది.

గడిచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో టిసిఎస్ నికర లాభాలు 9 శాతం పెరిగి రూ.12,434 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది క్యూ4లో రూ.11,058 కోట్ల లాభాలు నమోదయ్యాయి. ఇదే సమయంలో రూ.59,162 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.61,237 కోట్లకు చేరింది. తుది డివిడెండ్ కింద ప్రతీ షేర్‌పై రూ.28 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. గడిచిన త్రైమాసికంలో తమ కంపెనీ మెరుగైన ప్రగతిని కనబర్చిందని గణపతి సుబ్రమణియన్ అన్నారు. వర్ధమాన మార్కెట్ల వృద్ధి మరింత పటిష్టతను పెంచిందన్నారు. శుక్రవారం బిఎస్‌ఇలో టిసిఎస్ షేర్ విలువ 0.45 శాతం పెరిగి రూ.4,000.30 వద్ద ముగిసింది.




www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**బిజినెస్..**

# సెన్సెక్స్ 800 పాయింట్ల పతనం



**ముంబయి :**

అంతర్జాతీయ ప్రతికూల పరిణామాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో భారీ నష్టాలు చవి చూశాయి. ముఖ్యంగా అమెరికాలో అంచనాలు మించి ద్రవ్యోల్బణం నమోదయ్యిందనే వార్తలు సూచీల్లో ప్రతికూలతను పెంచాయి. ప్రస్తుత ఏడాదిలో మూడు సార్లు వడ్డీ రేట్లు తగ్గింపు ఉంటుందన్న ఆశలను ద్రవ్యోల్బణ గణాంకాలు నీరుగార్చాయి. అదే విధంగా పెరిగిన చమురు ధరలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈ పరిణామాలతో శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ ఉదయం 74,890 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం ఒత్తిడిలోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో తుదకు 793 పాయింట్లు పతనమై 74,245 వద్ద ముగిసింది. నిఫ్టీ 234.40 పాయింట్ల నష్టంతో 22,519 పాయింట్లకు జారింది. సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, టిసిఎస్, నెస్లే ఇండియా మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి.

# ఎఐతో వారానికి మూడు పని దినాలే- బిల్‌గేట్స్ అంచనా

న్యూఢిల్లీ : కృత్రిమ మేధా (ఎఐ)తో మనుషుల పనులు సులభతరం అవుతాయని మైక్రోసాఫ్ట్ అధిపతి బిల్‌గేట్స్ అన్నారు. పని గంటలు కూడా తగ్గుతాయన్నారు. అధునాతన టెక్నాలజీతో వారానికి మూడు పనిదినాల విధానం అందుబాటులోకి రావొచ్చున్నారు. మైక్రోసాఫ్ట్ ఎఐ ప్రాజెక్టులకు సారథ్యం వహిస్తున్న బిల్‌గేట్స్ ఎఐతో సమూల మార్పులు రానున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రపంచంలో ఎఐ కీలక మార్పులకు దారితీయనుందన్నారు. దశాబ్ధాలుగా అనుసరిస్తున్న వారానికి ఐదు పని దినాల పద్ధతికి ఎఐతో స్వస్తి పలికే అవకాశం ఉందన్నారు. వారానికి మూడు రోజులు మాత్రమే పనిచేసే సమాజంలోకి మనం మారితే అది ఆమోదయోగ్యమేనని అన్నారు. ఇక మరో ఐదేళ్లలో ఎఐ మానవ మేథస్సును అధిగమిస్తుందని ట్విట్టర్ అధిపతి ఎలన్ మస్క్ అంచనా వేశారు. వచ్చే ఏడాది నుంచే మానవుడి కంటే ఎఐ తెలివిగా వ్యవహరించడం ప్రారంభిస్తుందని ట్వీట్ చేశారు. కాగా.. మస్క్ అభిప్రాయంతో మెటా చీఫ్ ఎఐ సైంటిస్ట్ యాన్ లికున్ విభేదించారు. ఎఐ మానవుల కంటే తెలివి మీరబోదని విశ్లేషించారు.

# దేవాదాయ ఉద్యోగులను దూరం పెట్టండి

## వారికి ఎన్నికల విధులు సరికాదు

## ఎన్నికల సంఘానికి పురంధేశ్వరి లేఖ

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

దేవాదాయ శాఖ సిబ్బందికి ఎన్నికల విధులను అప్పగించ వద్దంటూ బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు శనివారం నాడు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఆమె లేఖ రాశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేవాదాయ శాఖ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లు, బ్యూరోక్రసీలోని కొందరు ఉన్నతాధికారులు కలిసి సీఈఓ ముకేష్ కుమార్ మీనాకు సూచించినట్లు తెలిసిందని చెప్పారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలకు దేవాదాయ శాఖ సిబ్బంది సేవలను ఏనాడూ వినియోగించుకోలేదని గుర్తుచేశారు. ఈ విషయంలో గతంలో ఎన్నికల విధుల్లో పనిచేసిన అధికారుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేవాదాయ శాఖ సిబ్బంది సాధారణంగా తమ పరిధిలోని దేవాలయాల్లో రోజువారీగా పరిపాలనా విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. పరిపాలనలో ఏదైనా అంతరాయం ఏర్పడితే భక్తులు ఇబ్బందులు పడతారన్నారు. ఆలయాల్లో నిర్ధిష్ట విధులను, ఆగమ శాస్త్ర మార్గదర్శకాలను ఆమోదించడం ద్వారా వాయిదా వేయలేరని చెప్పారు. దేవాదాయ శాఖ సిబ్బంది అంతా హిందూ మతానికి చెందినవారే ఉన్నారని తెలిపారు. వారిని ఎన్నికల విధుల్లో నియమిస్తే ఒక మతానికి చెందిన వారి సేవలను మాత్రమే వినియోగించుకుంటున్నారని నిరాధార ఆరోపణలు వస్తాయన్నారు. ఏప్రిల్, మే, జూన్ కాలం ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుందని వివరించారు. ఇక్కడ ఉగాది, శ్రీరామనవమి, చందనోత్సవం, నృసింహ జయంతి, బ్రహ్మోత్సవాలు, గ్రామ దేవత వార్షిక వేడుకలు మొదలైన అనేక పండుగలు వస్తాయని గుర్తుచేశారు. దేవాదాయ శాఖల సిబ్బంది వివిధ దేవాలయాల్లో నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొంటారని చెప్పారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవుల సీజన్ కావడంతో ఏపీ వ్యాప్తంగా చాలా మంది తీర్థయాత్రలు, వారి స్వగ్రామాలను సందర్శిస్తుంటారన్నారు. అందువల్ల దేవాలయాలను వెళ్లే యాత్రికుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఆలయాల్లో యాత్రా సౌకర్యాలను పర్యవేక్షించడానికి దేవాదాయ శాఖ సిబ్బంది గణనీయమైన సమయాన్ని వెచ్చించాల్సి వస్తోందన్నారు. వేసవి సెలవులతో ప్రతి జిల్లాలో వేలాది మంది ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని.. వారికి ఎన్నికల విధులు కేటాయిస్తే బాగుంటుందని తెలిపారు. ఉపాధ్యాయులకు ఇది సెలవు సమయం, దేవాదాయ శాఖ సిబ్బందికి ఇది చాలా అత్యవసర సమయం అని చెప్పారు. ఎన్నికల్లో దేవాదాయ శాఖ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని దగ్గుబాటి పురంధేశ్వరి కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: హైదరాబాద్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని గుర్రంగూడ ఎక్స్ రోడ్డు వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పింది. దీంతో ఆగి ఉన్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మంచినీటికి ఢోకా లేదు

## సోషల్ మీడియా

## వదంతులు నమ్మొద్దు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు ఢోకా లేదని, తగిన మోతాదులో కూడా నీళ్ళు అందిస్తున్నామని వాటర్ బోర్డ్ ఎం. డీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. క్షేత్ర స్థాయిలో నీళ్ళు సరిగ్గా అందించ కుండా జనాలను ఇబ్బంది గురిచేస్తున్న ముగ్గురు లైన్ మెన్ లను సస్పెండ్ చేశామని.. మరో 7 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చామని తెలిపారు. సోషల్ మీడియాలో నీళ్ళు లేక సప్లై చెయ్యడం లేదని వదంతులు క్రియేట్ చేస్తున్నారని వాటిని నమ్మొద్దని సూచించారు. వాటర్ ట్యాంకర్లతో రోజుకు 7 వేల ట్రిప్స్ ద్వారా నీళ్ళు అందిస్తున్నామని సుదర్శన్ రెడ్డి చెప్పారు. ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల దోపిడీ పై రెవెన్యూ శాఖ దృష్టి సాధించిందని తెలిపారు. నల్లా కనెక్షన్లు 15 లక్షల ఉంటే..30 వేల కనెక్షన్స్ నుంచి మాత్రమే వాటర్ టాంకర్ బుకింగ్స్ వస్తున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో నీళ్లు లేక ఇబ్బందులు గురవుతున్నారని ఫేక్ ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మొద్దని వాటర్ బోర్డ్ ఎం. డీ సుదర్శన్ రెడ్డి సూచించారు.

# కెటిఆర్ పిచ్చి పీక్ స్టేజికి వెళ్లింది

## సవాళ్లతో జనాలను బురిడీ కొట్టించలేరు

## ఘాటుగా స్పందించిన ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి కేటీఆర్ సవాల్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. కేటీఆర్ నిజంగానే లై డిటెక్టర్ టెస్ట్‌కి సిద్ధంగా ఉంటే తాము ఏర్పాట్లు చేస్తామని సవాల్ విసిరారు. శనివారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ టైం, ప్లేస్ చెబితే టెస్ట్‌కి తాము ఏర్పాట్లు చేస్తామని అన్నారు. డ్రగ్స్ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారని.. ఆయన సవాల్‌ని రేవంత్ స్వీకరించి గన్‌పార్క్‌కి వస్తే పత్తా లేకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కి పిచ్చి ముదిరి పీక్ స్టేజ్ కెళ్లిందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో నిజాలు బయటపడుతుంటే కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని సెటైర్లు వేశారు. భార్య భర్తలు, జడ్జీల ఫోన్లు కూడా కేటీఆర్ విన్నారన్నారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని అన్నారు. తన ఫోన్ ట్యాప్ అవుతుందని రేవంత్‌కి మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ఎనిమిది నెలల ముందే చెప్పానని గుర్తుచేశారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ చేసేంతా పరిస్థితి ఏముంది? అని ప్రశ్నించారు. రేవంత్ పోరాటయోధుడని కొనియాడారు. రేవంత్ బీజేపీలోకి వెళ్తాడని కేటీఆర్ ఇంకోసారి మాట్లాడితే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ వెంపర్లాడింది నిజం కాదా? అని ఆది శ్రీనివాస్ నిలదీశారు.

# అమరావతే మన రాజధాని

## హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తా

## ప్రజావేదికతో మొదలైన జగన్ విధ్వంసం

## ఎపిని సర్వనాశనం చేసిన దుర్మార్గుడు

## పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తా

## తాడికొండ ప్రజాగళం సభలో చంద్రబాబు



**గుంటూరు, అక్షిత ప్రతినిధి :**

ఎప్పటికీ అమరావతే రాజధాని అని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే అమరావతిని నిర్మించి తీరుతామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని హైదరాబాద్ ను మించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేస్తే జగన్ తుంచారని అన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు తిక్కలోడికి ఓటేస్తే ఏపీకి రాజధాని లేకుండా చేశారని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెయ్యి మంది జగన్‌లు వచ్చినా అమరావతిని అంగుళం కూడా కదల్చలేరన్నారు. అమరావతి రైతులు, మహిళల పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. అమరావతి కోసం 29వేల మంది రైతులు 35వేల ఎకరాలు ఇచ్చారు. రాజధానికి కేంద్రం కూడా సహకరించింది. అమరావతిని కూడా హైదరాబాద్‌లా మారుద్దామని ప్రణాళికలు వేశాం. విజయవాడ, గుంటూరుతో కలిపి ఆదర్శ రాజధాని చేయాలనుకున్నాం. ప్రపంచదేశాలన్నీ అమరావతి వైపు చూడాలని ఆలోచించా. సంపద సృష్టించే కేంద్రంగా తయారు చేయాలనుకున్నా. జగన్ వచ్చాక రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చేశారని మండిపడ్డారు. ఉపాధి కోసం యువత పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారు. రాజధాని అంటే పెద్దపెద్ద భవనాలు కాదు.. ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం అన్నారు. అమరావతితో మూడు ముక్కలాట ఆడుతూ తమాషాలు చేస్తున్నారు. అమరావతిని ఎవరూ కూడా ఇక్కడి నుంచి కదల్చలేరు. అసాధ్యాన్ని.. సుసాధ్యం చేయడమే తెలుగుదేశం పార్టీ సత్తా. మన రాజధాని అమరావతే. విశాఖపట్నం, కర్నూలును అభివృద్ధి చేస్తాం. గోదావరి జిల్లాలు గర్జిస్తున్నాయి.. ఆ జిల్లాల్లో వైకాపాకు ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు అమరావతి ప్రజల సంబరాలతో పాటు.. జగనాసుర వధ కూడా జరుగుతుంది. జగన్ పోవాలి.. ప్రజలు గెలవాలని అన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆ పార్టీ నేతలకు కమిషన్లు ఇవ్వలేక రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోయాయి. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అని నిరుద్యోగులను మోసం చేశారు. సీపీఎస్ రద్దు చేస్తామన్నారు.. చేశారా?ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు ఇవ్వలేదు. బడికి రంగులు వేస్తే విద్యా వ్యవస్థ మారిపోతుందా? రూ.కోట్లు ఖర్చు పెట్టినా జగన్ సభలకు జనం రావడం లేదు. ఏ ముఖ్యమంత్రి అయినా మంచి పనితో పాలన ప్రారంభిస్తారు. కానీ, రూ. 10కోట్లతో కట్టిన ప్రజావేదిక కూల్చివేసి దుర్మార్గ పాలనకు తెరతీసారు. రాష్ట్రం బాగుపడాలంటే జగన్ దిగిపోవాలి. రాష్ట్ర ప్రజలకు వైకాపాపై కక్ష తీర్చుకునే అవకాశం వచ్చింది. నేను సీఎంగా ఉంటే పోలవరం ఈ పాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తి చేశాక నదుల అనుసంధానం చేద్దామనుకున్నా. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వస్తుంది. జూన్ 4న ఇక్కడ విజయోత్సవాలు చేసుకుందాం. నేను, పవన్, మోదీ కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తాం‘ అని చంద్రబాబు భరోసా కల్పించారు. కేంద్రం అండతో అమరావతిని, ఎపిని అద్భుతంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించిన కెసిఆర్

## ఫోన్ ట్యాపింగ్ చేసి.. సవాళ్లు విసురుతారా

## తప్పులను కప్పిపుచ్చుకుందామంటే కుదరదు

## కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక




**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న వ్యవహారంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ చేస్తున్న సవాళ్లపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో భ్రష్టు రాజకీయాలను ప్రవేశ పెట్టి సవాళ్లు విసరడం ద్వారా తప్పులను కప్పిపుచ్చలేరని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో ఎమ్మెల్యే అయ్యారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం చేయరాని తప్పుడు పనులన్నీ చేసిందని మండిపడ్డారు. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని సీఎం రేవంత్‌రెడ్డి అనలేదని.. సిరిసిల్లాలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే అనుమానాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారని అన్నారు. లై డిటేక్టర్ టెస్ట్‌కి రేవంత్ సిద్ధమా అని కేటీఆర్ అనడం తప్పని చెప్పారు. విచిత్రమైన, నీచమైన సంస్కృతిని తెలంగాణ రాజకీయాల్లో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. ఒక ముఖ్యమంత్రి మీద అవాకులు, చెవాకులు పేలడం కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. కేటీఆర్ చెల్లి కవిత తీహార్ జైల్లో ఉందని.. ఇంకో వైపు ఫోన్ ట్యాపింగ్‌లు రోజుకోక మలుపు తిరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్‌కి తెల్వకుండా ఇవ్వన్నీ జరిగే అవకాశం ఉండదన్నారు. తెలంగాణ రాకముందు కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎన్ని.. ఇప్పుడెన్ని ఉన్నాయని ప్రశ్నించారు. ఆస్తులు ఎలా సంపాదించారో దానిపై లై డిటేక్టర్ టెస్ట్‌కి కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. నిజాయతీ గల పోలీసులను రేవంత్ ప్రభుత్వం నియమించిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాల మేరకు జరిగాయో త్వరలో బయటపెడతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లామని ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయి ఇన్‌చార్జిలు ఎంపీ ఎన్నికల కోసం కష్టపడాలని సూచించారు. పాంచ్ న్యాయ్, పచ్చిస్ గ్యారంటీలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కచ్చితంగా నెరవేరుస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి.. ఈ విజయాన్ని రేవంత్ రెడ్డికి బహుమానంగా ఇస్తామని సంపత్ కుమార్ తెలిపారు.

# నేను పక్కా లోకల్ అన్న సునీత

## రాగిడి మాత్రమే నాన్ లోకల్ అని విమర్శలు

రంగారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జెడ్పీ చైర్ పర్సన్‌గా పని చేసిన తాను లోకల్ అని, వరంగల్‌కు చెందిన రాగిడి లక్ష్మారెడ్డి డమ్మీ క్యాడిండేట్ అని మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కీసరలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన కీసర మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి, మైనంపల్లి హనుమంత్‌రావు, నక్క ప్రభాకర్ గౌడ్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా మాల్కాజ్‌గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ నేను లోకల్ కాదని చవాకులు పలుకు తున్నాడు. ఉమ్మడి రంగారెడ్డి జల్లాకు జెడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేసి, మేడ్చల్ నియోజకవర్గం కోసం దాదాపు 3 వందల కోట్ల రూపాయాలు కేటాయించానని ఆమె తెలిపారు. అసలైన డమ్మీ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాగిడి లక్ష్మారెడ్డి అని, అతను వరంగల్‌కు చెందిన వారని అన్నారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి నాన్‌లోకల్ అని, బీజేపీ తన ఉనికి చాటుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత ఎంపీ ఎన్నికలో రేవంత్‌రెడ్డి(ఖీ।లజీనిబిర ఖీ।టటా)ని మెజార్టీతో గెలిపించిన ఘనత మాల్కాజ్‌గిరి పారమెంటుకు చెందిన ప్రజలదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదన్నారు. అదే స్పూర్తితో రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎంపీగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వల్లే పని చేయాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సమావేశానికి ముందు ఆమె కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కీసర మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దైవదర్శనానికి వెళ్లిన వ్యాపారి ఇంటికి కన్నం

## బంగారం, నగదు

## దోచుకున్న దొంగలు

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

ఓ వ్యాపారి కుటుంబీకులు అంతా ఎంతో ఉత్సాహంగా దైవదర్శనానికి వెళ్లారు. తమ ఇష్టదైవాన్ని దర్శించుకుని ఆనందంగా ఇంటికి తిరుగుపయనమయ్యారు. అయితే ఇంటికి వచ్చిన చూసిన ఆ కుటుంబీకులకు మాత్రం పెద్ద షాకే తగిలింది. దొంగలు ఉన్నదంతా దోచుకున్నారు. దీంతో యజమానులు లబోదిబోమని మొత్తుకున్నారు. జిల్లాలోని రాజేంద్రనగర్ దొంగలు రెచ్చిపోయారు. తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్ చేసిన దుండగులు.. అదును చూసి ఇళ్లను గుల్ల చేశారు. రాజేంద్రనగర్ బండ్లగూడ వికాస్ నగర్‌కాలనీలో ఓ ఇంటి తాళాలు పగలగొట్టి మరీ దుండగులు చోరీకి తెగబట్టారు. నవీన్ అనే వ్యాపారి ఇంట్లో ఉన్న 12 తులాల బంగారం, వెండి ఆభరణాలలతో పాటు రూ.25 వేల నగదును దుండగులు దోచుకెళ్లారు. వ్యాపారి కుటుంబం ఇంటికి తాళం వేసి దైవ దర్శనం నిమిత్తం బయటకు వెళ్లారు. తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్న నవీన్.. డోర్ ధ్వంసం చేసి ఉండడాన్ని గుర్తించాడు. వేసిన తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు వ్యాపారి సమాచారం ఇచ్చాడు. హుటాహుటిన రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ బృందాలు రంగంలోకి దిగాయి. పలు ఆధారాలను కాప్స్ సేకరించారు. తాళం వేసిన ఇల్లు టా÷–గ్గ్ం÷ట్ చేసి మరీ దుండగులు చోరికి పాల్పడ్డారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మోడీ లేకుంటే "రామమందిరం" నిర్మితమయ్యేదే కాదు

## ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే

**మహారాష్ట్ర, అక్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్రమోడీ లేకుంటే సుప్రీంకోర్టు ఆదేశించినా కూడా అయోధ్యంలో రామమందిర నిర్మాణం జరగకపోయేదని మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే శనివారం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రధాని మోడీకి, బీజేపీకి బేషరతుగా మద్దతు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సమన్వయం కోసం మహాయుతి కూటమి(శివసేన-బీజేపీ-ఎన్సీపీ)తో సంప్రదింపులు జరిపే నాయకుల జాబితాను ఎంఎన్ఎస్ సిద్ధం చేస్తుందని ఆయన చెప్పారు. ఎంఎన్ఎస్ నాయకులు కూటమి మద్దతు ఉన్న అభ్యర్థుల కోసం ప్రచారంలో పాల్గొంటారని, వారి తరుపున ప్రచారం చేస్తారని ఆయన చెప్పారు. 48 మంది ఎంపీలు ఉన్న మహారాష్ట్రలో ఏప్రిల్ 19 నుంచి మే 20 మధ్య ఐదు దశల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. నరేంద్రమోడీ లేకుంటే సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా రామమందిరం నిర్మించబడేది కాదని, ఇది పెండింగ్ సమస్యగా మిగిలిపోయేదని థాకరే అన్నారు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేసిన తర్వాత రామమందిర నిర్మాణం పెండింగ్‌లో ఉందని ఠాక్రే చెప్పుకొచ్చారు. "కొన్ని విషయాలను ప్రశంసించాల్సిన అవసరం ఉంది. ఒకవైపు అసమర్థ నాయకత్వం, మరోవైపు బలమైన నాయకత్వం ఉంది. కాబట్టి మేము నరేంద్రమోడీకి మద్దతు ఇవ్వాలని భావించాము" అని రాజ్ ఠాక్రే అన్నారు. బీజేపీకి మద్దతు ఇవ్వడంపై ఉద్ధవ్ ఠాక్రే శివసేన విమర్శించడంపై రాజ్ ఠాక్రే స్పందిస్తూ.. వారికి కామెర్లు ఉన్నాయని అన్నారు. మహారాష్ట్రలో తమకు కొన్ని డిమాండ్లు ఉన్నాయని, మరాఠీకి శాస్త్రీయ భాషా హోదా కల్పించడంతో పాటు రాష్ట్రంలో కోటల్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రధాని మోడీ గుజరాత్ నుంచి వచ్చినందుకు ఆయనకు ఆ రాష్ట్రం అంటే ఇష్టమని, అదే విధంగా ఇతర రాష్ట్రాలపై కూడా దృష్టిసారించాలని రాజ్ ఠాక్రే కోరారు.

# ఓటు హక్కు వినియోగంపై వినూత్న కార్యక్రమం

## సంకల్ప పత్రాలతో విద్యార్థులకు అవగాహన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం. పారదర్శక పాలన కావాలన్నా.. మంచి నాయకులు పరిపాలించాలన్నా ఓటుతోనే సాధ్యం. అలాంటి బృహత్తర బాధ్యతను గుర్తుచేస్తూ.. ఓటు హక్కు వినియోగంపై సంకల్ప పత్రాల పేరుతో పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో అవగాహన చేపట్టారు. ప్రజాస్వామ్య దేశంలో ఎలాంటి ఎన్నికలైనా ఓటు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఎన్నికల సంఘం ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచే దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ర్యాలీలు, అవగాహన సదస్సులు వంటి అవగాహన కార్యక్రమాలను ఎన్నికల కమిషన్ చేపడుతోంది. అయితే యాదాద్రి జిల్లాలో ఓటు హక్కు వినియోగంపై ఎన్నికల కమిషన్ పాఠశాల విద్యార్థులను కూడా భాగస్వాములను చేసింది. రాజపేట పాఠశాల విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రుల్లో చైతన్యం రావాలని ఆకాంక్షిస్తూ వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల పర్వం దేశానికి గర్వం. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు.. అని కరపత్రాలను ముద్రించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి.. తమ తల్లిదండ్రులతో చదివించి బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించిన సంకల్ప కరపత్రాలను ఎన్నికల అధికారులు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సంకల్ప పత్రాలను ఇంటికి తీసుకువెళ్లి తల్లిదండ్రులతో చదివించాలని టీచర్లు విద్యార్థులకు సూచిస్తున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. సంకల్ప కరపత్రాల్లో ముద్రించారు. పోలింగ్ రోజున మరోసారి గుర్తు చేస్తామని విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సంకల్ప పత్రాల్లో ముద్రించారు. ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివృద్ధికి ఓటు మూలస్తంభం లాంటిదని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు వినియోగంపైనా, ప్రాధాన్యతపైనా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రులను చైతన్య పరిచే దిశగా చేపట్టిన కార్యక్రమాల్లో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయడం పట్ల అధికారులను అభినందిస్తున్నారు.

# కేటీఆర్, కేసీఆర్ లకు ఇంకా బుద్ధి రావడంలేదు

## కేటీఆర్ దురహంకారి,ఆడవాళ్ళు అంటే గౌరవం లేదు

## కేటీఆర్‌పై ధ్వజమెత్తిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ డమ్మీ క్యాండిడేట్ అని కేటీఆర్ దురహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి సీతక్క కేటీఆర్‌పై ధ్వజమెత్తారు. కేటీఆర్ దురహంకారీ,ఆడవాళ్ళు అంటే గౌరవం లేదని, బొజ్జు, సుగుణ లాంటి అనామకులే ఈ రోజు మిమ్మలిని ఓడించారన్నారు. తెలంగాణ ప్రజల త్యాగాల మీద నీకు పదవులు వచ్చాయని, కేటీఆర్, కేసిఆర్ కు ఇంకా బుద్ధి రావడం లేదన్నారు మంత్రి సీతక్క. కేటీఆర్ నీకన్న సుగుణ ఎంతో గొప్ప అని, నోరు జారకు కేటీఆర్ డబ్బు లేనోళ్ళు అనామకులా? అని ఆమె అన్నారు. నీలాగా దోచుకున్న డబ్బు మా దగ్గర లేదని, మీ లెక్క ఫోన్ ట్యాపింగ్ లు చేయాలే అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ అనుభవం లేనోళ్లు రాజకీయం లో రాకూడదా??ఇంత అహంకారమా మీకు?? ప్రాణ త్యాగాలు చేసే పార్టి కాంగ్రెస్ పార్టీ. వాళ్ళేమో ఉన్నోళ్ల పక్షాన ఉన్నారు ..పేదల పక్షాన రాహుల్ గాంధీ ఉన్నారు. 10ఏళ్లుగా బిజెపి ఎం ఇచ్చింది? గుడి గురించి చర్చ చేసే బిజెపి బడులకు ఏం ఇచ్చింది.వందల ఏండ్ల నుండి మతాలు ఉన్నాయి కానీ మతతత్వం లేదన్నారు మంత్రి సీతక్క. అంతేకాకుండా..'అభివృద్ధి అడిగితే అక్షింతలు పంపడం కాదు, అభివృద్ధి చేసి చూపించండి. ఎన్నో చట్టాలు చేసింది కాంగ్రెస్ ,మరి బీజేపీ ఏం చేసింది. బొగ్గు బావులు అంబానీ ఆదాని లకు ఇచ్చే ఆలోచన చేస్తుంది బీజేపీ. కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కాదు త్యాగాల పార్టీ. దేశం కోసం 11ఏండ్లు జైల్లో గడిపిన మనిషి కాంగ్రెస్ పార్టీ మనిషి. బీజేపీ పార్టీకి జంతువుల మీద ఉన్న ప్రేమ అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసులపైన లేదు. కేంద్రం జీఎస్టీ పేరుతో దోపిడీ చేస్తుంది.' అని మంత్రి సీతక్క అన్నారు.

# దళితబంధు ఇవ్వకుంటే సచివాలయం ముందు ధర్నా

- లబ్దిదారులతో కలసి తానే ఆందోళనకు దిగుతా
- ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాలి
- మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే ..మోసం చేస్తారు జాగ్రత్త
- ప్రజల పక్షాన పోరాడాలంటే బిఆర్ఎస్ గెలవాలి
- చేవెళ్ల ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ పిలుపు




**చేవెళ్ల, అక్షిత ప్రతినిధి :**

మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తాము ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధును ఇవ్వకుంటే లబ్ధిదారులను తీసుకొచ్చి, సెక్రటేరియట్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్ష చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఆ నిధులు విడుదల చేపిస్తా అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలో పాల్గొన్న కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ఐక్యరాజ్యసమితి కొనియాడిందన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం తాము తీసుకొచ్చిన పథకాలను వారి రాష్ట్రాల్లో అమలు చేయాలని, ఇక్కడికి వచ్చి పరిశీలించి అభినందించాయని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు 12 లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, ఒక్కరికి కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు కనీసం 10 లక్షలు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల్ని మోసం చేసిందంటూ కేసీఆర్ మండిపడ్డారు. వారికి దళితబంధు నగదు ఇవ్వకపోతే లబ్దిదారులను తీసుకువచ్చి అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్షకు దిగుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. ఉచిత కరెంట్, రైతు బంధు ఇవ్వకున్నా, రైతులకు బోనస్ ఇవ్వకున్నా మాకే ఓటేస్తారు అని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఓటు వేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. లేకపోతే ఏం చేయకున్నా మమ్మల్ని ఎవరు ఏం అనరు అనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీకి వస్తుంది. తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త. ప్రభుత్వం మీకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరాలంటే బలమైన ప్రతిపక్షం ఉండాలి, అందుకే మీరు ఓటు వేసే ముందు ఆలోచించండి, ఆత్మవిమర్శ చేసుకోవాలి. మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. అందుకు బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. బీసీలకు దమ్ముంటే, బీసీలకు పౌరుషం ఉంటే కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించండని కాంగ్రెస్ నేత అన్నారు. అందుకే ఇక్కడున్న బలహీనవర్గాల మేధావులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు కాసానిని గెలిపించాలని కేసీఆర్ కోరారు. గెలుపు, బీసీల అభివృద్ధికి మలుపు కాబట్టి కాసానిని గెలిపించి చూపించాలన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం.. తెలంగాణ ప్రయోజనాల కోసం అని, ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాం పోరాటాలు తమకు కొత్త కాదన్నారు. తాను బతికి ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజల కోసం పోరాడతామన్నారు. 10 ఏళ్లు అధికారం ఇస్తే అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నాం, కానీ నేడు అన్నీ నా కళ్ల ముందే పోతుంటే చూడలేక చాలా బాధ కలుగుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. ఉద్యమంలో మీ దీవెనతో విజృంభించి తెలంగాణ సాధించినం, అవసరమైతే మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాసానిని గెలిపిస్తే ఎంపీగా చేవెళ్ల ప్రజల పక్షాన పోరాడి నిధులు తెస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# తులం బంగారం ఏడ పోయింది

## ఇస్తామన్న హామీని ఎందుకు అమలు చేయరు

## ప్రజలను మోసం చేసే కాంగ్రెస్ పట్ల అంకుశం కావాలి

## పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలి

## చేవెళ్ల వేదికగా కెసిఆర్ పిలుపు

**చేవెళ్ల, అక్షిత ప్రతినిధి :**

కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చింది.. ఇప్పుడు తులం బంగారం యాడపోయిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. కుల, మతాల ప్రసక్తి లేకుండా కల్యాణలక్ష్మి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ ఏం హామీ ఇచ్చింది. కేసీఆర్ రూ.లక్షనే ఇస్తున్నడు. మా ప్రభుత్వం వస్తే తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పారు. యాడికి పోయింది తులం బంగారం. మొన్న సిరిసిల్లలోనే అడిగినా. తులం బంగారం కొందామంటే మార్కెట్‌లో దొరుకతలేదా? ఈ ప్రభుత్వానికి.ఇది ప్రజలను మోసం చేయడం కాదా?అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గురుకులాల పెడితే ఆర్ఎస్ ప్రవీణ్ వాటిని అద్భుతంగా నడిపిస్తే ఐఐటీలు, ఐఐఎంలలో, మెడిసిన్, ఇంజినీరింగ్‌లో వేలాది దళిత, గిరిజన, బలహీనవర్గాల బిడ్డలు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ తీసుకొని విదేశాల్లో విద్యాభ్యాస్యం కొనసాగిస్తున్నారు. కులవృత్తులపై ఆధారపడ్డ బిడ్డలకు గొల్లకుర్మలకు గొర్రెలు, గంగపుత్రులకు వందకోట్లు రూపాయలు వెచ్చించి చేపపిల్లలు పెంచాం. చేనేత కార్మికులకు పని కల్పించాం. సబ్సిడీలు ఇచ్చాం. గౌడ కులస్తులకు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనటువంటి పని చేసి చెట్ల మీద ఉండే రకాన్ని వందకు వందశాతం రద్దు చేశాం. ఈ విధంగా బలహీన వర్గాలకు బ్రహ్మాండంగా సహాయం చేశాం. బీసీబంధు పెట్టి బలహీన వర్గాలను ఆదుకున్నాం. వీటన్నింటిని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తదా ? శఠగోపం పెట్టిందా? వాళ్ల పాలసీ ఏందీ? దయచేసి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. నేను ఇవాళ కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నా. మీరందరూ గమనించాలి' అన్నారు. ఒక మాట నాకు అర్థమవుతలేదు. 11 సంవత్సరాల కిందట చాలా దారుణమైన పరిస్థితి ఉండేది. ఒకటిన్నర సంవత్సరంలో కరెంటును బ్రహ్మాండంగా తయారు చేసి, రైతాంగానికి, ఇండ్లళ్లకు, పరిశ్రమలకు, ఐటీరంగానికి అందరికీ 24గంటల కరెంటు సరఫరా తొమ్మిది సంవత్సరాల పాటు ఇచ్చాం. కేసీఆర్ పక్కకు పోంగనే కరెంటు ఎందుకు మాయమైంది ? దీనికి కారణం ఏందీ? ఇది ప్రభుత్వ అసమర్థత కాదా? వీళ్లే మనకు ఇప్పుడు సమాధానం చెప్పాలని నేను కోరుతున్నా. వీళ్లు కొత్తగా చేసే అవసరం ఏం లేదు. గత ప్రభుత్వం ఎట్ల నడిపిందో అట్ల నడిపిస్తే సరిపోయే పరిస్థితి. దాన్ని కూడా సరిగా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇవాళ ఉంది. అది కూడా మీరు ఆలోచన చేయాలని అన్నారు. మిషన్ భగీరథ అద్భుత పథకం. ఐక్యరాజ్య సమితి కూడా మనన్ననలు అందించిన పథకం. 10-11 రాష్ట్రాలు మేం కూడా చేసుకుంటామని ఇక్కడికి వచ్చిచూసి అభినందించిన పథకం. ఇవాళ మంచినీళ్లకు ఎందుకు కొరత వస్తుంది? ట్యాంకర్లు ఎందుకు వస్తున్నయ్ ? బోర్లు వేసే పరిస్థితి ఎందుకు వస్తుంది ? ఇది ఎవరి తెలివితక్కువ తనం దయచేసి ఆలోచన చేయాలి. కొత్తవి రాకపోయినా ఉన్నవి ఊడగొడుతున్నరు. అవన్నీ మీరు చూస్తున్నరు. కరెంటుకు ఏం రోగం వచ్చింది? మంచినీళ్లు ఎందుకు ఇవ్వలేకపోతున్నరు ? ఇది ఏం లోపం ? మరి ఎట్ల సరికావాలా? ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఓ నిర్ణయం తీసుకోవాలి. తెలంగాణ ప్రజల చేతుల్లో మంచి పద్ధతి, అభివృద్ధికిపోయిన రైతుల చేతులలో ఉన్న ప్రభుత్వం పక్కకు జరిగినంత మాత్రాన ఇన్ని బాధలు ప్రజలకు ఎందుకు రావాలి ? ఇవాళ ప్రజలకు ఏం కావాలి. ప్రజల చేతుల్లో ఓ అంకుశం కావాలి. ఒక హంటర్ కావాలి. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం మెడలు వంచి ఇవన్నీ చేయించేటటువంటి ఒక అంకుశం కావాలని కేసీఆర్ అన్నారు.

# ప్రజలు ఆదుకోవడంలో కాంగ్రెస్,బిజెపి విఫలం

## ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

## రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఏమయ్యింది

## ఎన్నికల ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు

**మెదక్, అక్షిత ప్రతినిధి :**

ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, అలాంటి పార్టీలను లోకసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమి లేదని.. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు. మాయమాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసునన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. దౌల్తాబాద్‌కు వచ్చేటప్పుడు మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడానని, వడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయారని తెలిపారు. మహాలక్ష్మి ద్వారా రూ.2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏనాడైనా జై తెలంగాణ అన్నారా అని ప్రశ్నించారు. ఎన్నికల హామీలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కేంద్రంలో పదేళ్లు అధికారం చేపట్టిన బీజేపీ తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో, అమరుల త్యాగాలతో తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అమర వీరులకు నివాళులు అర్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత బీజేపీ, కాంగ్రెస్ కలిసిపోయాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని హరీశ్ రావు ౯÷ర్ అయ్యారు. వడ్లు కొనేవారు లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో తనను చూసే ప్రజలు ఓట్లు వేశారని రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసిన పీ వెంకట్రామరెడ్డి అందరికీ సుపరిచితుడేనని, ఇక్కడి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. గతంలో దుబ్బాకలో అనాథలు రాధారాధికలకు అండగా ఉండి.. విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు. ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు.

మెదక్ ఎంపీ అభ్యర్థికి ఘన విజయం అందిద్దామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే మొదటి నుంచి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్‌రావు అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు. జిల్లా నుంచే కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థికి ఆ పార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. మాయ మాటలు చెప్పే రఘునందన్‌ను రెండుసార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# అమ్మకోసం ఆలయం

తమిళ అగ్ర హీరో విజయ్ వాళ్ల అమ్మకోసం ఆలయం కట్టారు. ఈ విషయం తమిళనాడు మీడియాలో బాగా వైరల్ అయ్యింది. దీనిపై విజయ్ తల్లి శోభ తాజాగా స్పందించారు. 'అవును.. నా కొడుకు విజయ్ నాకోసం గుడికట్టాడు. నేను సాయి భక్తురాలిని. నాకెప్పట్నుంచో సాయిబాబా గుడి కట్టాలనే కోరిక ఉండేది. వాడితో చాలాసార్లు ఆ విషయం చెప్పాను కూడా. నా కోరికను అర్థం చేసుకుని ఇన్నాళ్లకు నాకోసం సాయిబాబా ఆలయం కట్టాడు.



# బిడ్డ బతుకు కోసం..

'తెలుగులో తొలిసారి ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశా. లీడ్‌రోల్ చేశాను కనుక కథ నాకు తెలుసు. కథలోని ఆసక్తికర సన్నివేశాలను, మలుపులను లైట్‌గా టచ్ చేస్తూ ట్రైలర్ రూపొందించారు. ట్రైలర్ నాకు నచ్చింది. నిర్మాతగా తొలి ప్రాజెక్ట్ ఫిమేల్ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ ఎంచుకొని, బడ్జెట్ ఎక్కువ అవుతున్నా ఏ మాత్రం రాజీపడకుండా, వేరే ఆలోచన చేయకుండా పాషన్‌తో సినిమాను నిర్మించిన మహేంద్రనాథ్ కూడ్లగారికి నా ధన్యవాదాలు.



# వారికి థాంక్స్ చెప్పాలి!

కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న ఎన్నో తిరస్కారాలు తనలో పట్టుదలను పెంచాయని, వాటన్నింటినీ ఛాలెంజ్‌గా తీసుకొని పనిచేయడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పింది కథానాయిక మృణాల్ ఠాకూర్. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ భామ ఇండస్ట్రీలో తన తొలినాటి రోజుల్ని గుర్తుచేసుకుంది.'ఆడిషన్స్‌కు వెళ్లిన చాలా సందర్భాల్లో నేను నటనకు పనికిరానని చెప్పేవారు. ఆ మాటలు నాలో పట్టుదలను పెంచాయి. ఎలాగైనా సరే సినీ రంగంలో రాణించాలనుకున్నా. ప్రతి రోజు కొత్త విషయాలను తెలుసుకుంటూ నా నటనను మెరుగుపరచుకున్నా. వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకొని ఈ స్థాయికి వచ్చాను. నన్ను తిరస్కరించిన వారికి కృతజ్ఞతలు చెప్పాలి. వారి వల్లే మరింత పట్టుదలతో కెరీర్‌ను తీర్చిదిద్దుకున్నా' అని మృణాల్ ఠాకూర్ చెప్పింది. పాత్రలో పరకాయ ప్రవేశం చేసినప్పుడు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటామని, 'సీతారామం' చిత్రంలో సీతామహాలక్ష్మి పాత్రను ప్రాణం పెట్టి చేశానని, అందుకే ఆ క్యారెక్టర్ ఇప్పటికీ గుర్తుండిపోయిందని ఈ భామ చెప్పుకొచ్చింది. ఆమె విజయ్ దేవరకొండ సరసన నటించిన తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది.

# హరీశ్‌శంకర్ దర్శకత్వంలో?

బాబీ తర్వాత బాలయ్యను డైరెక్ట్ చేసే దర్శకుడెవరు? ఈ ప్రశ్నకు రకరకాల సమాధానాలు ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నాయి. కొందరు బోయపాటి 'అఖండ 2' అంటారు. మరికొందరు మలినేని గోపీచంద్ అంటున్నారు. ఇప్పుడు మూడో పేరు కూడా బలంగా వినిపిస్తుంది. ఆ పేరు ఎవరిదోకాదు. మాస్ సినిమాల దర్శకుడు హరీశ్‌శంకర్‌దే. త్వరలో తను బాలయ్యను డైరెక్ట్ చేయనున్నారట. ఫిల్మ్‌వర్గాల సమాచారం ప్రకారం 'అఖండ-2' కంటే ముందే హరీశ్‌శంకర్ సినిమా ఉంటుందని తెలుస్తున్నది. ప్రస్తుతం హరీశ్‌శంకర్ అటు పవన్‌కల్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్‌సింగ్', ఇటు రవితేజతో 'మిస్టర్ బచ్చన్' సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. బాబీ సినిమాకు బ్రేక్ ఇచ్చి పొలిటికల్ ప్రచారంలో బాలయ్య బిజీగా ఉన్నారు.





# రాజ్‌తరుణ్ క్రైమ్ కామెడీ

రాజ్‌తరుణ్, రాశీసింగ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. రమేష్ కడుములు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని మురళీధర్ రెడ్డి, కేటీఎన్ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు మారుతి క్లాప్‌నివ్వగా, ప్రవీణ్ సత్తారు కెమెరా స్విఛాన్ చేశారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఇది క్రైమ్ కామెడీ కథాంశం.



హీట్ సమ్మర్ లో అవ్‌నీత్ కౌర్

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జనగామ ఆర్డీవో: కొమురయ్య

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంతో పాటు పోచన్నపేట, కోడువాటూర్, కేసిరెడ్డిపల్లి , తమ్మడి పల్లి , గ్రామాల్లో ఐకెపి పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఆర్ డి ఓ కొమురయ్య తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు రైతులకు తెచ్చిన ధాన్యం ను వెంటనే మిల్లర్లకు తరలించాలన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించే నిమిత్తం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గని సుతిల్ కొరత లేకుండా చూడాలన్నారు. తాలుతేమ పేరుతో తూకంలో దోపిడీ



చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



తాసిల్దార్ విశాలాక్షి , ఏపిఎం కొత్తపెల్లి నాగేశ్వరరావు, సిసిలు కందుకూరి విజయలక్ష్మి , తిరుమల, సత్యనారాయణ, ఆర్ ఐ, పిఎసిఎస్ సీఈవో బాలస్వామి, ఏ ఈ ఓ లు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# అనురాధను పరామర్శించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి.....**

పితృ వియోగంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఆమె తండ్రిగారైన రాపోలు నరసయ్య చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. తండ్రి మరణంతో శోకతప్తులైన అనురాధ ను, వారి కుటుంబ సభ్యులను శనివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఉన్న ఆమె వ్యవసాయ క్షేత్రానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నగరి గారి ప్రీతం అనురాధ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన రాపోలు నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పెండెం రామ్మూర్తి,పోలేపాక రామచంద్రు,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పుల రాంబాబు, మిట్ట గడుపుల అనుక్,బైరు చిరంజీవి, పెద్ద బోయిన అజయ్, కాంగ్రెస్ నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లిపావని జంగయ్య యాదవ్





**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం13**

తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. హరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మరియు ఘట్కేసర్ మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ సల్లూరి నర్సింగ్ రావు నాగజ్యోతి కాంగ్రెస్ పార్టీలో చేరారు వాళ్ళని తెలంగాణ సీఎం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఘట్కేసర్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో జైన్ కావడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ గెలుపొందడం కోసం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో వేముల మహేష్ గౌడ్ మాజీ సర్పంచ్ అబ్బ సాని యాదగిరి యాదవ్ కర్రె రాజేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

# మంత్రులు భట్టి పోన్నంను రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం-రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శిదేవరకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఆందించారు. రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయి బ్రాహ్మణ కులస్తులకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.దానికి మంత్రులు సానుకూలంగా స్పందిస్తూ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని ఎన్నికల కోడ్ వల్ల ప్రకటించలేదని ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వెంటనే ప్రకటిస్తాం ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది అలాగే పలు రకాల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రభుత్వ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులందరూ మరియు నాయి బ్రాహ్మణ ముఖ్య నాయకులు నేతలు పాల్గొన్నారు.



# ఎన్డీఏ పాలనలో ప్రమాదకరస్థాయికి భారతదేశం

## -అభద్రతా భావంతోనే జీప్ దుశ్చర్యలు

## -ఓటమి భయంతోనే ఈడీ సీబీఐ దాడులు

## -సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా విసృత స్థాయి సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

గత పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బీజేపీ ఎన్డీఏ కూటమిని గద్దె దించడమే ప్రధాన ఎజెండాగా పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ (ఎం) ఇండియా కూటమి ముందుకెళ్తుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. దేశాన్ని ప్రమాదకరస్థాయికి మోడీ ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు.ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశ రాజ్య స్వభావమే పూర్తిగా మారిపోతుందన్నారు.ఈ ఎన్నికల్లో ఓ ప్రధాన భూమికను నిర్వహించాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించిందన్నారు. మోడీ, కార్పొరేట్‌శక్తులు వారి అనుకూల మీడియా దేశంలో కృత్రిమ వాతావరణాన్ని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు మాట్లాడారు. బీజేపీకి 370 ఎన్డీఏకు 400 కు పైగానే సీట్లు వస్తాయని అనుకూల కార్పొరేట్ మీడియా సంస్థలు సర్వేలు చేసినట్లు ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తమ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అంతర్జాతీయ మీడియా సంస్థల ద్వారా బీజేపీ ప్రచారం చేయిస్తుందన్నారు. గోబెల్స్ ప్రచారం తప్ప ఇందులో వాస్తవం లేదన్నారు. ఊదరకొట్టి లేనిది ఉన్నట్టు ప్రచారం చేయిస్తే ఈ దుష్ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఓట్లు వేస్తారనే ఆశతో బీజేపీ ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. గెలుస్తామని ఇంత గట్టి విశ్వాసం ఉంటే ప్రతిపక్ష రాజకీయ పార్టీల ప్రముఖులు ముఖ్యమంత్రులు కేజ్రీవాల్ హేమంత్ సోరెన్ లాంటివారిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు.ఎక్కడన్నా ఎవరన్నా బీజేపీకి ప్రమాదకరంగా ఉన్నారంటే ఈడీ వెళ్లి దాడులు చేస్తుందన్నారు. రాజకీయంగా వీరు తమకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ప్రజలు ఓట్లు వేయరనే భయంతోనే బీజేపీ ఎన్నికల ముందు ఈ అరెస్టులు చేయిస్తుందన్నారు. మాట వరసకు అవినీతి పరులనుకున్నా ఎన్నికలయ్యాక అరెస్టు చేయొచ్చు కదా? అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ(ఎం) తరఫున పోటీ చేస్తున్న కేరళ రాష్ట్ర ఆర్థికమంత్రి థామస్ ఐజాక్ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆర్బీఐ అనుమతితో విదేశాల నుంచి రూ. 6వేల కోట్ల మసాల బాండ్లు సేకరించి విక్రయించారని విచారణ నిమిత్తం రావాల్సిందిగా ఈడీ నోటీసులు ఇచ్చిందన్నారు.ఈ నేపథ్యంలో ఐజాక్ కోర్టుకు వెళ్లడంతో ఎన్నికల తర్వాత విచారణ చేసుకోవచ్చుగా..? అని కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. పార్టీ ఖాతాల లెక్కలు చెప్పలేదని ఫెనాల్టీల మీద ఫెనాల్టీలు 2014 సంవత్సరం నుంచి వేసి కాంగ్రెస్ రూ. 1700 కోట్లు కేరళలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామశాఖ అకౌంట్లో రూ.కోటి ఉంటే వాటిని లెక్కల్లో చూపలేదని ఫెనాల్టీగా రూ.16 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. దీనిపైనా కోర్టు స్టే ఇచ్చిందన్నారు.

**అభద్రతా భావంలో ఎన్డీఏ**

బీజేపీ ఎన్డీఏ పూర్తి అభద్రతా భావంలో పడిపోయి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతిపక్ష పార్టీల నేతలపై కేసులు పెడుతూ భయబ్రాంతులకు గురిచేస్తూ పార్టీ మారేలా బీజేపీ ఒత్తిడి చేస్తుందన్నారు. సీట్లు ఓట్లు వచ్చేటట్టయితే ఇతర పార్టీల నేతలను మార్చించటం ఎందుకని? ప్రశ్నించారు.బీజేపీ ఎన్డీ ఓ వాషింగ్ మిషన్ అయిపోయిందని మురికి గుడ్డలు ఎక్కడెక్కడుంటే వాటిని తెచ్చుకుంటుందన్నారు. లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ ఎంపీ శ్రీనివాసులరెడ్డిని టీడీపీలో చేర్చుకుని ఎన్డీఏ కూటమి తరఫున టిక్కెట్ ఇవ్వడాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. అవినీతిపరులను పోగు చేసి బీజేపీ గెలవాలని చూస్తుందని కేజ్రివాల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఈ దేశంలో ఎన్నికల బాండ్లు తీసుకోని ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. నీతినిజాయితీ గురించి మాట్లాడే బీజేపీ ఎన్నికల బాండ్లు అత్యధికంగా తీసుకుందన్నారు. క్విడ్‌క్రో పద్ధతిలో ఎన్నికల బాండ్లు వస్తున్నాయని ప్రపంచంలోనే అత్యంత అవినీతికి నిదర్శనం ఈ బాండ్లని సీపీఐ(ఎం) కోర్టులో కేసు వేసిందన్నారు. దానితోనే ఎన్నికల బాండ్లు చెల్లవని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు.ఇన్ని అవినీతికరచర్యలు చేసిన బీజేపీ అవినీతి గురించి మాట్లాడే హక్కు కోల్పోయిందన్నారు.అధికారం ప్రతిపక్షంలో ఎవరుంటారనేది తమకు ముఖ్యం కాదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలని దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.బ్రిటిష్‌వారి కాలం కంటే ఇప్పుడు భారతదేశంలో అసమానతలు ఎక్కువయ్యాయని ఫ్రాన్స్‌కు చెందిన ఓ సంస్థ తేల్చిందన్నారు. దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలని, ప్రజలు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని రాఘవులు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ ప్రమాదం ముంచుకొస్తోం దని మతోన్మాద వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్రంలో ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవకూడదనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. కాంగ్రెస్‌ను లౌకిక పార్టీగా అంగీకరిస్తున్నాం తప్ప ఆ పార్టీపై మోజు ఏమీ లేదన్నారు. తెలంగాణలో ఆ విజ్ఞత కాంగ్రెస్‌కు లేదన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు బొంతు రాంబాబు వై.విక్రమ్ కళ్యాణం వెంకటేశ్వర్లు చింతలచెర్వు కోటేశ్వరరావు బుగ్గవీటి సరళ మాచర్ల భారతి భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




# గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భీమా రెడ్డి నూతన గృహప్రవేశం వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శనివారం రోజు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఉల్లంగుల నర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి మండల ముఖ్య నాయకులు గబ్బెట బాబు ఉల్లంగుల యాదగిరి చిర్ర మల్లయ్య బీరం వెంకట్ రెడ్డి దేదావత్ రామా మద్దెల వెంకటేశ్ కందుకూరి కృష్ణ తొర్రురు మండల అధ్యక్షులు సంతోష్, బాబు, గ్రామ ముఖ్యనాయకులు, పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా బి. ప్రశాంత్ గౌడ్ నియామకం



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి..**

ఉప్పల్ నియోజక వర్గంలోని కాప్ర డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా సాయి నగర్ కాలనికి చెందిన బి. ప్రశాంత్ గౌడ్ నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రశాంత్ గౌడ్ ను కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ప్రశాంత్ గౌడ్ మాట్లడుతూ అంకిత భావం తో పనిచేస్తున్న కార్యకర్త లు నాయకులకి గుర్తింపునిచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నా నియామకంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎం.పి.ఆర్ కి నా వెన్నంటి ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కి ధన్య వాదములు తెలుపుతూ మరింత ఉత్సాహంతో అందరినీ కలుపుకొని పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈ సంధర్భంగా అన్నారు. ఈ కార్య క్రమంలో ఎం. నాగరాజుగౌడ్, రవి, ఇమ్రాన్, జగదీష్, సత్తి రెడ్డి, సాయి తది తరులు పాల్గొన్నారు.

# రాహుల్ గిఫ్ట్‌కు ఉద్వేగానికి లోనైన సీఎం స్టాలిన్

**కోయంబత్తూరు,**

ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల వేడి నడుస్తోంది. నేతలంతా ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులో ఇండియా కూటమి తరఫున ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ. కోయంబత్తూరులో కూటమి బహిరంగ సభకు వెళ్లాల్సి ఉండగా.. మార్గమధ్యంలో ఓ స్వీట్ షాపు వద్ద ఆగారు రోహుల్. రోడ్డు డివైడర్ క్రాస్ చేసి ఆ షాపులోకి వెళ్లడంతో.. అక్కడున్న వారందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. అక్కడి స్పెషల్ స్వీట్‌ను టేస్ట్ చేసిన రాహుల్.. షాపు ఓనర్, అక్కడి వర్కర్స్‌తో కాసేపు ముచ్చటించారు. ఆపై వారితో ఫోటోలు దిగారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 14 ఏప్రిల్ 2024 | పేజీలు : 8

## చెరువు పూడిక పనులు వేగంగా చేపట్టాలి



వార్త 8లో

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## మౌళిక వసతులు కల్పించాలి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గత రాత్రి కురిసిన అకాల వర్షం దృష్ట్యా శని వారం ఆయన ఆర్జల బాబి, ఎస్ఎల్బీసీ, కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవస రమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని , వర్షానికి ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకో వాలని ఆయన ఆదేశించారు. పౌరసర ఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వర రావు,





సారసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.





## హక్కులు, బాధ్యతలు టీఎస్ యుటిఎఫ్ రెండు నేత్రాలు

వార్త 8లో



## కమ్యూనిస్టు పార్టీలో పలువురి చేరికలు

వార్త 8లో

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన లంకా వెంకటేశ్వర్లు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యక్షులు లంకా వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర



సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాధ పూర్వకంగా కలిశారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలు నిరుపేదలకు కుటుంబా లకు ముందుగా అంధించాలని కోరారు.మాదిగల కు సంభందించి పలు సమస్యల పై వినతులు అందించారు.



## సిఎం రేవంత్ రెడ్డికి బుద్ధుడు విగ్రహాన్ని బహుకరించిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

# మహనీయుల ఆలోచనలకు తిలోదకాలు



వార్త 2లో



## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవం

వార్త 8లో

# మహనీయుల ఆలోచనలకు తిలోదకాలు

## బిజెపి పాలనలో దళితులపై పెరిగిన దాడులు

## బిజెపి చెర నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

## సామాజిక విశ్లేషకులు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య






**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సామాజిక సాంస్కృతిక విప్లవాలకు నాంది పలికిన మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను పాలకులు కనుమరుగు చేస్తున్నారని విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు. మహనీయుల జయం తులను పురస్కరించుకొని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ ట్రస్ట్ భవన్ లో మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలంకరణ చేయడం జరిగింది. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని కార్డియాలజీ డాక్టర్ పగిళ్ల ధరణిధర్ ప్రారంభించారు. నల్లగొండ ప్రభుత్వ దవాఖాన రక్తనిధి కేంద్రానికి దాతల ద్వారా సేకరించారు. అనంతరం “77 ఏళ్ల స్వతంత్ర భారతం దళితుల స్థితిగతుల”నే అంశంపై జరిగిన సదస్సుకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సామాజిక విశ్లేషకులు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ ఈ దేశంలో వెనుకబడిన దళితులకు, ఆదివాసులకు,ప్రత్యేకమైన హక్కులు కావాలని పూలే అంబేద్కర్ లాంటి మహనీయులు కొట్లాడితే వారి హక్కులనే కాలరాయడమే టార్గెట్ గా పెట్టుకొని బిజెపి పాలిస్తుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో దళితుల పైన ఆదివాసీల పైన దాడులు తీవ్రతరం అయ్యాయని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికలే స్పష్టం చేస్తున్నాయన్నారు. దేశంలో పెరిగిపోయిన నిరుద్యోగిత, పౌష్టికాహార లోపం, పెరిగిన శిశు మరణాల రేటు దళితుల స్థితిగతులను తెలియజేస్తున్నాయన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ద్వారా కాస్తో కూస్తో హక్కులను చైతన్యాన్ని పొందిన ఆదివాసి దళిత గిరిజనుల పట్ల పాలకులు వివక్షత చూపుతున్నారన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ రాజ్యాంగాన్ని తేవడానికి బిజెపి ప్రభుత్వం అనేక కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా నిలువరించాల్సిన బాధ్యత ఆదివాసి దళిత గిరిజన సమాజంపై ఉందన్నారు. అసంఘటిత రంగంలో కార్మికులంతా దళిత బలహీన వర్గాలేనని వారి హక్కులను సమూలంగా తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం కొత్త కార్మిక చట్టాలను తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు లాభాలను చేకూరుస్తుందని వారన్నారు. ఈ దేశంలో బిజెపిని నియంత్రించి లౌకిక శక్తులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత దళిత ఆదివాసి బహుజన సమాజంపై ఉందని అందులో భాగంగానే కెవిపిఎస్ ప్రతి ఏటా పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించడంతో పాటు భిన్న రూపాలలో మానీయుల స్ఫూర్తిని సమాజంలోకి తీసుకుపోతుంధన్నారు. మహనీయులు ఈ దేశ ప్రజలకు కల్పించిన హక్కులను కాపాడుకోవడంలో భాగంగా ఆదివాసీ గిరిజన దళిత,బహుజ,మహిళా హక్కులకు,పౌరుల హక్కులకు ఎక్కడ భంగం వాటిల్లినా కెవిపిఎస్ స్పందించి అండగా నిలబడడంలో క్రియాశీలక భూమిక పోషిస్తుందన్నారు. పార్లమెంటులో దళిత ఆదివాసి గిరిజన హక్కుల కోసం అనేక చట్టాలు రూపొందిస్తున్నప్పటికీ ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహనీయుల ఆలోచనలను సమాజానికి చేరువ చేయాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరుషరాములు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు,ప్రముఖ అడ్వకేట్ దర్శనం నరసింహ,విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు,ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన గౌడ్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి,మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అద్దంకి రవీందర్,ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్,ఎం వి ఎన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, దళిత నాయకులు ఒంటెపాక యాదగిరి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్,అభిలాష్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ పేరుకే అభిలాష్,ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సైదులు చాకలి ఐలమ్మ ట్రస్ట్ బాధ్యులు బొల్లెపల్లి మంజుల,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొడిరెక్క మల్లన్న,గాదె నరసింహ బొల్లు రవీందర్ కుమార్ పెరికే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డికి బుద్ధుడు విగ్రహాన్ని బహుకరించిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు సిఎం రేవంత్ రెడ్డి ని మర్యాధ పుర్వకంగా కలిసి గౌతమ బుద్ధుడు విగ్రహాన్ని బహుకరించారు. అనంతరం మాదిగ సంఘాల ఫ్రంట్ ఆధ్వర్యంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తెలంగాణ ఎంఆర్పీయస్ సంఘాల సంయుక్త నాయకత్వంతో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ని కలిసి దండోరా డప్పును బహూకరించి మాదిగల పది డిమాండ్ల పైన సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించారు. డిమాండ్ల పై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సంధర్బంగా డిమాండ్ల పై స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి కి కొరిపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

**సిఎం కు డప్పు బహుకరణ**

మాదిగ రాష్ట్ర అధ్యక్షులు టీఎంహెచ్డీ వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటిక రాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఇచ్చిన దండోరా డప్పును కొట్టి ఎన్నికల శంఖారాం పూరించిన సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గౌరవ అధ్యక్షులు కందుల సాయినాథ్ మాదిగ మేళ్లచెరువు కృష్ణ బాబు మాదిగ రాష్ట్ర అధికార ప్రతినిధి కొట్టే పద్మయ మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ వెంకటరమణ మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి జై బాలకృష్ణ రవిశంకర్ శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి గాంధీజీ హై స్కూల్ కు వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు



**నాంప్ల, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో స్థానిక గాంధీజీ హై స్కూల్ జలమండలి సూచనల మేరకు జల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు పిలుపుమేరకు గాంధీజీ హై స్కూల్ అపూర్వ స్పందనతో స్పందించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జల సంరక్షణ పై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన చిత్రలేఖన పోటీలో నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. జల సంరక్షణ పట్ల వారిలో ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మార్చి 22న సామూహికంగా జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అందుకుగాను జలమండలి మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండేషన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞానం ప్రతిష్ట సంస్థల సమన్వయంతో జల ప్రతిజ్ఞను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు.

# బాలిక కిడ్నాప్ కేసులో వ్యక్తి అరెస్ట్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మండలంలోని ఓ మైనర్ బాలిక కిడ్నాప్ చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన వ్యక్తి పై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. ఆ వ్యక్తి మైనర్ బాలికను కిడ్నాప్ చేసి పెళ్లి చేసుకుంటారని నమ్మించి మోసం చేసినందుకుగాను బాధితురాలు తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు బచ్చన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ఎస్సై సతీష్ ని వివరణ కోరగా తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నిందితుని అదుపులో తీసుకుని కేసు నమోదు చేశామన్నారు.



# నేలకొండపల్లి మండలంలో ఉపాధి హామి పనులలో ఇష్టారాజ్యం

## -పల్లెల్లో పడకేసిన పాలనా పట్టించుకోని పంచాయితీ కార్యధర్ములు



గ్రామ పంచాయితీలతో పడకేసిన పాలనా

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో ఉపాధీ హామీ పనులలో సిబ్బంది ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. మండు వేసవిలో ఉపాధి కూలీలకు కనీస వసతులు త్రాగు నీరు నీడ కుడా కల్పించటం లేదు.టైం పాస్ కి పనులు తప్ప భవిశ్యత్ కు గ్రామాలకు రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టటం లేదు.ప్రతిఏటా చేసిన పనులనే పెట్టి మమ అనిపిస్తున్నారు.గ్రామ పంచాయితీలలో ఉపాధి హామి పనులలో పంచాయితీ కార్యధర్ములు ఏమి పట్టనట్లు వ్యహారిస్తున్నారు.అ వైపు తోంగి చూడటం లేదు.ఉపాధి హామి పనులలో పీల్డ్ అసిస్టెంట్ల్ అన్నీ తానై వ్యహరిస్తున్నారు.పేరు ఒక్కరిది పనికి హాజరయ్యేది మరోకరు. ఒక్కరోజు పనికి వచ్చినా పది రోజులు మస్టర్ వేసి పిప్టీ - పిప్టీ ఉపాధీ కూలీ పంచుకుంటున్నారు. పర్యావేక్షించాల్సిన కోలతలు నీర్వహించాల్సిన టెక్నికల్ అసిస్టెంట్స్ పిల్డ్ అసిస్టెంట్లు రాసి ఇచ్చిన ఆదారంగా కూలీలకు కూళ్ళు 100-150 మించకుండా వేస్తున్నారు. టెక్నికబ్ అసిస్టెంట్లు సిసి అసలు డ్యూటీలో ఉన్నారో లేదో తెలియని పరిస్థితి నెలకోంది. ఆదివారల్లో పండుగ సెలవు దినాల్లో సైతం పీల్డ్ అసిస్టెంట్ల్ ఉపాధి హామి పనులు నిర్వహిస్తున్నా ఎపివో జిల్లా అధికారులు సైతం పట్టించుకోవటం లేదని ఆరోపణలు ఉన్నాయి.దీంతో మండలంలో ఉపాధీ హామి పనులు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు.

నేలకొండపల్లి మండలంలో ప్రత్యేకాధికారుల పాలనాలో గెజిటేడ్ అధికారులు చాలా మంది భాద్యతల నుండి మినహాయింపు పొందటంతో 5 గురు ప్రత్యేక అధికారులు మాత్రమో 30 కి పైగా గ్రామాల భాధ్యతలు చూస్తూన్నారు.పంచాయితీ కార్యధర్ములు ఉదయం వచ్చి పోటోలు అప్లోడ్ చేసుకోని పత్తా లేకుండా పోతున్నారు. గ్రామాలలో ప్రజలకు అసలు అంధుబాటులో ఉండటంలేదని ఆరోపణలు వస్తున్నాయి.మరికొందరు పంచాయితీ కార్యధర్ములు ఇతర ప్రవేట్ వ్యాపారలలో బీజీగా మునిగిపోయారు.వేసవిలో గ్రామా పంచాయితీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నా పట్టించుకోవటం లేదు.ఉపాధి హామి పనులు పర్యావేక్షణ పట్టించుకోవటం లేదు.గ్రామాలలో పారిశుధ్యం పనులు రోడ్లు శుభ్రం చేయటం వంటివి అసలు పట్టించుకోవటంలేదు. పంచాయితీలలో నివాసం ఉండి ప్రజలకు ఆందుబాటులో ఉండాలని నిభంధన లు ఉన్నా మండల జిల్లా కేంద్రాల నుండి రాకపోకలు కోనసాగిస్తూ ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తున్నారు. మండల జిల్లా అధికారులు స్పందించి పంచాయితీలలో ప్రజా సమస్యలు పరిష్కరించి పంచాయితీ కార్యధర్ములు గ్రామ ప్రజలకు ఆందుబాటులో ఉండేవిదంగా చూడాలని కోరుతున్నారు.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ను పరామర్శించిన: చామల



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి కాంగ్రేస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పాత్రికేయులు శ్రీకాంత్ గౌడ్ తల్లి మరణించగా వారి ఇంటికి వెల్లి కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్, జిల్లా ఇంచార్జి రాహుల్ గౌడ్... అనంతరం శ్రీకాంత్ గారితో ఫోన్ లో మాట్లాడి ధైర్యం చెప్పిన చామల కిరణ్ కుమార్ రెడ్డి.ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్లేమెంట్ లో ఉన్న ప్రతి గౌడ కుటుంబానికి ఏ ఆపద వచ్చిన వారికి అందుబాటులో ఉండి వారికి వారి కుటుంబానికి జీవితాంతం తోడు ఉంటా అన్నారు. సమాజంలో అందరూ కుటుంబ సభ్యులే అని నిరంతరం మాకు వారు చెబుతున్నారు అన్నారు. అలాంటి వ్యక్తి మాకు తోడుగా నిలబడ్డందుకు గౌడ కుటుంబాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపితున్నాం అన్నారు.

# బిందేశ్వర్ ప్రసాద్ ఆశయాలను బీసీలు సాధించాలి ...డాక్టర్ తోట నరసింహ చారి



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

భారతదేశ బీసీల ఆశాజ్యోతి బీపీ మండల్ అని డాక్టర్ తోట నరసింహాచారి కొనియాడారు శనివారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో బిందెశ్వర్ ప్రసాద్ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు బిందెశ్వర్ ప్రసాద్ ఆశయాలను బీసీలు సాధించాలని అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ జిల్లా బాధ్యులు డాక్టర్ తోట నరసింహచారి ,బీ సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరేటి మల్లేష్ యాదవులు మాట్లాడుతూ బి,పి మండల్ వెనుకబడిన వర్గాలలో చదువుకున్న వ్యక్తి తన వచ్చిన సమాజం కోసం అభివృద్ధి చెందే విధంగా నిస్వార్ధంతో నిబద్ధతతో బీపీ మండల్ తన 23వ ఏటా జిల్లా కౌన్సిల్ ఎన్నికయ్యారు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్గా కూడా పనిచేయడం జరిగింది. బిందెశ్వర్ ప్రసాద్ మండల్ తన రాజకీయ జీవితంలో జాతీయ కాంగ్రెస్ తో మొదలై 1952లో మొట్టమొదట అసెంబ్లీకి ఎన్నికయ్యాడు కొద్ది కాలంలోనే కాంగ్రెస్ లో విభేదాలు వచ్చి సోషలిస్ట్ పార్టీలో చేరి 1968లో బీహార్ ముఖ్యమంత్రి అయ్యి బీసీల కోసం తను అహర్నిశలు సేవలు అందించారు అతి కొద్ది కాలంలోనే అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో 30 రోజులే మండల తన పదవికి రాజీనామా చేయడం జరిగింది 1977లో జనతా పార్టీలో చేరి లోక్సభకు ఎన్నికయ్యాడు పార్లమెంటులో మండల సిఫారసులను అమలు చేయడం కోసం తాను ఎనలేని బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన దాంట్లో ఈ దేశంలో మొట్టమొదటి వ్యక్తిగా ఆయన నిలుచున్నారని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొడ్డు నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ జె సైదుల్ యాదవ్, పర్యావరణ ఉద్యమ నాయకులు జీడిమెట్ల రవీందర్ ,కంభంపాటి అరుణ్ కుమార్, నకరికంటి మురళీకృష్ణ , వెంకట కృష్ణ చారి, ఈర్ల లింగస్వావి పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ యస్ పార్టీకి షాక్

## -బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన జెడ్పిటిసి ప్రియాంక

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఎన్నికల ఇన్చార్జ్ కార్పొరేటర్ మలీదు జగన్ అధ్యక్షతన నిన్న రఘునాథపాలెం మండలంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న జడ్పీటీసి మాలోతు ప్రియాంక ఇతర బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు.జెడ్పిటిసి మాలోతు ప్రియాంక ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నగర పార్టీ అధ్యక్షుడు ఎండి జావిద్ ఇంచార్జ్ మలీదు జగన్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం ముఖ్య నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి.....**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడి మొదటిసారి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన నగరి గారి ప్రీతంకు తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ ఆధ్వర్యంలో యువజన నాయకులు, సీనియర్ నాయకులు అభిమానులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీని నమ్ముకొని నిబద్ధతతో పనిచేసిన నాకు నా సేవలను గుర్తించి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ లో ఉన్న ప్రధాన సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ప్రత్యేక కార్యచరణ రూపొందించి దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పెండెం ప్పుల రాంబాబు, మిట్ట గడుపుల అనుక్, కలకొట్ల మల్లేష్,బైరు చిరంజీవి, పెద్ద బోయిన అజయ్, గుండగాని సుధాకర్,కాంగ్రెస్ నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ఎంపీగా ఓటు వేయండి నిస్వార్థంతో ప్రజా సేవచేస్తాడు... రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానన్నారు అని రవి కుమార్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గంలోని ఈరోజు హైదర్ నగర్ డివిజన్ భాగ్యనగర్ ,హెచ్ఎంటి శాతవాహన ఎచ్. ఎం. టీ. హిల్స్, నాగార్జున హోమ్స్, నిజాంపేట్ రోడ్, అల్లాపూర్ సొసైటీ కాలనీలలో స్థానిక కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నరేష్, నవీన్ గౌడ్, వెలగల శ్రీనివాస్ .కృష్ణంరాజు, శేషయ్య, అరుణ్, వేణుగోపాల్ యాదవ్ , కేశవ్ ,సీతారామరాజు , వీరాచారి, ఎం. కే దేవ్ ,సునీల్ రెడ్డి, వీరు యాదవ్ , నాగరాజు కృష్ణ , బాలాజీ ,నర్సింగ్,సైదమ్మ ,జ్యోతి ,దుర్గ రాజేశ్వరి మొదలగువారితో రవి కుమార్ యాదవ్ గారు పాదయాత్ర నిర్వహించారు . ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజాసేవ కోసమే కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు రాజకీయాల్లోకి వచ్చారని మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మాటలకు కాలం చెల్లిందన్నారు. తెలంగాణ ప్రజలను ఆ పార్టీ గ్యారెంటీ ల పేరు చెప్పి మోసం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నోటికొచ్చిన వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కుమార్ యాదవ్ చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తాను రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ఆయన నిలదీశారు. ఇక గత ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టి తానే నిధులు ఇచ్చినట్టుగా తప్పుడు ప్రచారం చేసుకున్నారని కుమార్ యాదవ్ ఆరోపించారు. గ్రామాల్లోని రైతు వేదికలు, వైకుంఠధామాలు, అంతర్గత రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తేనే కెసిఆర్ ఆ పనులన్నీ చేయగలిగారని చెప్పారు. నరేంద్ర మోడీ నిబద్ధత కలిగిన నాయకుడని మరోసారి ఆయనను ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కుమార్ యాదవ్ కోరారు, 500 సంవత్సరాలుగా సాధ్యం కానీ అయోధ్య ఆలయాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ కి మాత్రమే తగ్గుతుంది అన్నారు. నరేంద్ర మోడీ దేశ రక్షకుడని వారు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, బీజేవైఎం, మహిళా మోర్చా, మొదలగువారు ఈ పాదయాత్ర పాల్గొన్నారు.

# ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా ను అరెస్ట్ చేసిన ఎస్ఓటీ సైబరబాద్ పోలీసులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



బిఎస్ఎఫ్ఎల్ 666 బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడుతున్న ముఠా ను చాక చక్యంగా వల వేసి పట్టుకున్నారు.గచ్చిబౌలి లోని సిల్వర్ కీ ఓయో హొటల్ వేదికగా బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందితుల వద్ద నుండి 2లక్షలపైగా నగదు, ఐదు స్మార్ట్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జేఎన్టీయూహెచ్ ఎంబిఎ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దేర్ విద్యార్థిని విద్యార్థులు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నిన్న విడుదల చేసిన ఎంబిఏ మొదటి సెమిస్టర్ జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఫలితాలలో దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఖమ్మం (ఎంబిఏ కళాశాల) మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు యం. గాయత్రి అత్యధికంగా 82% మార్కులు సాధించింది. ఇతర విద్యార్థులు ఎం.రాజేష్ 74% ఎస్.జయశ్రీ 67% పి.లోకేశ్వరి 66% ఓ.లోకేష్ 65% ఎన్.శ్వేత 62% మంచి ఉత్తీర్ణత సాధించారు.ఎంబిఏలో జాయిన్ అయిన సామాన్య విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు దరిపల్లి విద్యా సంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఘనత సాధించిన ఎంబిఏ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇంకా మరెన్నో మంచి ఫలితాలని సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి కళాశాల విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ డి.కిరణ్ కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి అకాడమిక్ ఇంచార్జ్ రవిచంద్ర ఎంబీఏ విభాగాధిపతి రమ్యశ్రీ ఎంబీఏ కోఆర్డినేటర్ ప్రవీణ్ కళాశాల సిబ్బంది ప్రసన్న పుల్లయ్య రాజా విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.





# కాంగ్రెస్ అభ్యర్థి జి.రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

2వ రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్ మరియు ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి .జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగం పల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్. పటేల్ రమేష్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.జేరిపేటి జైపాల్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి శ్రీమతి.సీత రంజిత్ రెడ్డి లు మరియు వారి తనయుడు ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. శనివారము రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్ మరియు ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు డివిజన్ నాయకులు ,అధ్యక్షులు, యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

# గోమాతలకు గ్రాసం పంపిణీ

**సకల దేవతలు గోవులోనే కొలువై ఉన్నారు**

**అలాంటి గోవులకు క్రాసంతానం చేయడం పుణ్యఫలం**

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి గ్రామానికి చెందిన గడ్డిదాత లు కొలిపాక కృష్ణ, పెండెం అరవింద్, చామకూరి వీరబాబు 3 ట్రాక్టర్ ల ఎండుగడ్డిని శనివారం నాడు శ్రీ మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో ఉన్నటువంటి గోమాతలకు సొంత ఖర్చులతో 3 ట్రాక్టర్ ల గడ్డిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు కొంపల్లి కృష్ణశాస్త్రి, పుట్ట బక్కయ్య, కొలిపాక వెంకన్న, జిట్టబోయిన నాగయ్య, కొలిపాక శ్రీనివాస్, పుట్ట పుల్లయ్య, మన్నెం వెంకట్ రెడ్డి, త్రిపురం లక్ష్మారెడ్డి, ఆవు దొడ్డి వెంకన్న, ఎడవల్లి శ్రీనివాస రెడ్డి, రాఘవరెడ్డి, అంజయ్య, నాగయ్య, వీరయ్య, చామకూర వీరబాబు, కొప్పు సైదులు, కొప్పు నవీన్, మరియు భక్తులు పాల్గొన్నారు.



# ప్రజాసంక్షేపంను మరిచిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి తగిన చెప్పాలి

## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి





**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి:**

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో శనివారం నాడు భారాస పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఎల్.బి.నగర్ నియోజకవర్గ డివిజన్ల వారిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని యం.ఈ.రెడ్డి .గార్డెన్స్ నందు నిర్వహించారు. దానిలో భాగంగా మాన్సూరాబాద్, నాగోల్ ,వనస్థలిపురం, హయత్ నగర్,బి. ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. .ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీలు బొగ్గరపు దయనంద్ ,ఎగ్గె మల్లేశం ,మల్కాజిగిరి భారస పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజా సంక్షేమాన్ని విస్మరించింది అని అన్నారు .మరోసారి గారడి మాటలతో మోసం చేసేందుకు ప్రజల ముందుకు రావడం జరుగుతుంది అని అన్నారు. అట్టి వారిని తరిమికొట్టాలి అని అన్నారు. ఎన్నికల్లో భారస పార్టీని గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి నాలుగు నెలలు అయిన ప్రజలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు .కరెంటు లేక, నీరు లేక పంటలు ఎండిపోతున్న కాంగ్రెస్ పార్టీ వచ్చింది నీటి,రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఇట్టి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని అన్నారు .అలాగే ఇప్పటికీ కూడా రైతులకు రుణమాఫీ చేయకుండా కాలం వెళ్లదీస్తున్నారు అని అన్నారు. ఇట్టి సర్కారుకు బుద్ధి చెప్పాలంటే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో ఇట్టి ప్రభుత్వం మీద ప్రజలు తిరుగుబాటు చేస్తారని తెలిపారు.ప్రస్తుతం మల్కాజిగిరి పార్లమెంటు బరిలో ఉన్న ఇతర పార్టీల నాయకులు. బయటివారని తెలిపారు.కావున లోకల్ వ్యక్తి అయిన అందుబాటులో ఉండే వ్యక్తి అయిన. రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జెల మధుసూదన్ రెడ్డి,ఆనంతుల రాజిరెడ్డి,కుంట్లుర్ వెంకటేష్ గౌడ్, ఆయా డివిజన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి ,చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్ ,జిట్టా రాజశేఖర్ రెడ్డి,సామ తిరుమల రెడ్డి,డివిజన్ల అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,చిరంజీవి,చింతల రవి కుమార్ ,చెన్నగొని శ్రీధర్ గౌడ్, కటికరెడ్డి అరవింద్ రెడ్డి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి,పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి,అంజలి ,లత, ప్రమీల,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు, అధ్యక్షరాళ్లు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, పలు విభాగాల తాజా మరియు మాజీ కమిటీ ధర్మకర్తలు, మహిళలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- ఎస్ఐ పి. మల్లయ్య

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రాత్రి వేళల్లో తరచుగా జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామన్నపేట ఎస్ ఐ పి. మల్లయ్య తెలిపారు. ఆరు బయట పడుకున్న మహిళల మెడలో నుండి ఆభరణాలు దొంగిలించడం, తాళం వేసి డాబాపై పడుకున్న ఇం టిలో దొంగతనానికి పాల్పడడం వంటి సంఘటనలు జరుగు తు న్నాయని అన్నారు. ఒంటరిగా వెళుతున్న మహిళలు బంగారు ఆభరణాలను ధరించవద్దని సూచించారు. ఎవరైనా అనుమాని తులు కనబడితే 100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ బీరంగూడ ఉస్కేబావి రాఘవేంద్ర కాలనీ లో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గోపి, కార్యదర్శులు పాండురంగారావు యాదవ్, బి ఎన్ స్వామి, నెంబర్ ప్రవీణ్ యాదవ్ విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, గోకుల్ శివకుమార్ యాదవ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు బేరి రామచందర్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మాట్లాడుతూ ఆ అమ్మవారి వారి కరుణకటాక్షాలు అందరి మీద ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతోటి సుఖసంతోషాలతోటి చల్లగా జీవించాలని, సకాలంలో వర్షాలు పడాలని, పాడిపంటలు బాగుండాలని దేశ ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమార్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, రాజు, అశోక్, దామోదర్, రాజేందర్, మరియు రాఘవేంద్ర కాలనీ సభ్యులు పెద్దలు మహిళలు యువజన నాయకులు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# ఐఐటీ, కార్పొరేట్ కళాశాలలకు ఎంపికైన శ్రీజివిఆర్ ఐఐటీ ఫౌండేషన్ విద్యార్థులు

## అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, చైర్మన్ భార్గవ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పేదింటి కలలు నెరవేర్చిన న్యూ శ్రీ జివిఆర్ ఐఐటి ఫౌండేషన్ మిర్యాలగూడ. హైదరాబాద్ డిడీ కాలనీ ఉప్పల్ నారాయణ స్టార్ సూపర్ సిఓ స్కూల్లో 6, 7, 8వతరగతిలో మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ ద్వారా జివిఆర్ ఐఐటి కోచింగ్ సెంటర్ ద్వారా కార్పొరేట్ స్కూల్ కు పది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. నారాయణ డిడి కాలనీ ఉప్పల్ ఏజిఎం సమీర్ తెలిపారు మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సమక్షంలోజివిఆర్ ఐఐటి ఫౌండేషన్ సంస్థ డైరెక్టర్, కరస్పాండెంట్ జి.వెంకట్రావు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్స్ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అక్షిత పులిపాడు 8వ తరగతి,100 శాతం, కొండసాని రాస్య రెడ్డి 7 వ తరగతి 100శాతం, వట్టి కొండ దుర్గానాథ్ పులిపాడు 80శాతం, తోట విజయ్ 80శాతం, తోటబాల మణికంఠ 50శాతం, బాల చైతన్య మాదినపాడు 50 శాతం, ఎం.అమరసాయి లోకేష్ 40 శాతం, కే జస్వంత్ మిర్యాలగూడ 40 శాతం, గౌతమ్ ఆలగడప 40శాతం, రానాక్ మిర్యాలగూడ 40శాతం సాధించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు . ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉమా, సాజిదా వెంకటలక్ష్మి, అజ్మన్, నరేష్, శ్రీ



చైతన్య భాష్యం గుంటూరు కేకేఆర్ గుడివాడ స్కూల్ ప్రతినిధులు శ్రేయోభిలాషులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందించారు. అదేవిధంగా స్థానిక మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ విద్యార్థుల అభినందించారు.



# ధాన్యం కొనుగోళ్లలో కోతలకు పాల్పడితే కఠిన చర్యలు...

## సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించండి...

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని మండలాల రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్ తో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్. చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లను కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం.. ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు సకాలంలో ఎఫ్సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్ వానాకాలం బియ్యాన్ని అప్పగించాలన్నారు. ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తిచేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని లారీ కాంట్రాక్టర్స్ ను ఆదేశించారు. ఎటువంటి ఆలస్యం చేయరాదన్నారు. ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం తగదన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ 35 శాతంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల అడ్డ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలి..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది గండి మైసమ్మ చౌరస్తా. శనివారం. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రత్నాకరం కోటం రాజు. గండి మైసమ్మ భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో కార్మికులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రత్నాకరం కోటం రాజు. పాల్గొని మాట్లాడుతూ ఎండాకాలం ఎండలు మండిపోతావున్న అడ్డాలలో చలివేంద్రాలు నేటికీ పురపాలక అధికారులు ఏర్పాటు చేయకపోవడం ఇందులో భాగంగా. కార్మికులకు షెడ్లు నిర్మించకపోవడం దురదృష్టకరమని ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. కార్మికులకు వారంలో నాలుగు రోజులు మాత్రమే పని



దొరుకుతుందని మిగతా రోజులు పని లేక ఇబ్బంది పడుతున్నారని వారికి ప్రభుత్వం తక్షణమే ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు గండిమైసమ్మ అడ్డాలో ఐదు రూపాయల భోజనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరాలని కోరారు. కార్మికులకు సిఐటియు సంఘం ఎల్లవేళలా అండగా ఉంటాదని తెలిపారు అదే విధంగా సామాజిక ఉద్యమ నిధిని వసూలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ అడ్డా నాయకులు కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య శ్రీనివాస్ నరసింహ శీను ఉపేందర్ రవి తదితరులు పాల్గొన్నారు..

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితునికి అప్పగించిన ఎస్ ఐ దామోదర్

**చేర్యాల,ఏప్రిల్ 13 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణానికి చెందిన ఎండి ముజహిద్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోను ను ఇటీవల జనవరి 9వ తారీఖున పోగొట్టుకున్న విషయాన్ని చేర్యాల పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఇట్టి సమాచారంపై పోలీసులు పోగొట్టుకున్న మొబైల్ ఫోను సిఈఐఆర్ టెక్నాలజీతో సమాచారం అందుకున్న పోలీసులు ఫోను దొరికిన వ్యక్తి నుంచి ఫోను స్వాధీనం చేసుకొని,శనివారం పోలీస్ స్టేషన్లో పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి మొబైల్ ఫోనును అందజేసిన ఎస్ ఐ దామోదర్.




# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...చిట్యాల ఎస్ఐ సైదా బాబు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రాత్రి వేళల్లో తరచుగా జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిట్యాల ఎస్ఐ సైదా బాబు తెలిపారు. ఆరు బయట పడుకున్న మహిళల మెడలో నుండి ఆభరణాలు దొంగిలించడం, తాళం వేసి డాబాపై పడుకున్న ఇంటిలో దొంగతనానికి పాల్పడడం వంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఒంటరిగా వెళుతున్న మహిళలు బంగారు ఆభరణాలను ధరించవద్దని సూచించారు. ఎవరైనా అనుమానితులు కనబడితే 100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న మైనర్ దొంగ అరెస్ట్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడుతున్న మైనర్ దొంగను సిసిఎస్, మట్టేవాడ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్ట్ చేసారు. దొంగ నుండి పోలీసులు మూడు లక్షల రూపాయల విలువ గల నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబందించి వరంగల్ ఏసీపీ నాందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ హనుమకొండ నగరానికి చెందిన మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించుకునే లక్ష్యంతో ద్విచక్ర వాహన చోరీలకు సిద్ధపడ్డాడు. తాళం వేసి పార్కింగ్ లో ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేసాడు. ఇందులో మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చోరీలు, మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చోరీకి పాల్పడ్డాడు. ఈ ఈ వాహన చోరీల పేపర్ మతమైన పోలీసులు తమకు అందుబాటులో ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితుడిని గుర్తించారు. శనివారం ఉదయం సిసిఎస్ మట్టెవాడ పోలీసులు పోతన జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న నిండితుడుని పోలీసులు తనిఖీ చేసి విచారించగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడినట్లుగా అంగీకరించడంతో పోలీసులు నిందితుడి ఇంటి లో మరో మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. మైనర్ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిస్, మాట్టేవాడ ఇన్స్ స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, సిసిఎస్ ఎస్. ఐ సంపత్, ఐ. డి అసిస్టెంట్ సల్మాన్ పాషా, సిసి ఎస్ హెడ్ కానిస్టేబుళ్ళు మున్నా, వేణుగోపాల్,రవి, కానిస్టేబుళ్ల రాములు, చంద్రశేఖర్ లను ఏసీపీ నందిరామ్ నాయక్ అభినందించారు.

# ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి:**

శనివారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ సౌత్ కాలనీ శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి దేవి- శ్రీ గణపతి స్వామి- శ్రీ వేణుగోపాల స్వామి వార్ల ఆలయ 5వ వార్షిక బ్రహ్మోత్సవాలలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ భగవంతుని దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## -ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ

వరంగల్, అక్షిత బ్యూరో:



ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు శనివారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన 25పైగా ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించడంతో పాటు వాహనదారులకు భారీ మొత్తం లో జరిమానాలు విధించారు. అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని.. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు షుకూర్ పాషా, శ్రీధర్ నాగబాబు, ట్రాఫిక్ ఎస్.ఐలు యుగేందర్, ఉమాకాంత్, సూర్యనారాయణ మరియు ఆర్ఎస్ఐలు పూర్ణచందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, భాను ప్రకాష్, నాగరాజు, రమేష్, మనోజ్ మరియు వేణు పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల కోసం జిల్లాకు చెడ్డ పేరు తెస్తున్న వైనం

## ఉద్యోగుల సస్పెండ్ కు కారణమైన హరీష్ రావు వెంటనే రాజీనామా చేయాలి

## డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



సిద్దిపేట ఏప్రిల్ 13 అక్షిత ప్రతినిధి:

సిద్దిపేటలో మొన్న ఉద్యోగులతో ఎన్నికల కోడు ఉల్లంగించి సమావేశం పెట్టడంతో 106మంది ఉద్యోగులను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసినందుకు కు కారణం అయినా ఏమ్మెల్యే హరీష్ రావు కు వారి కుటుంబాల ఉసురు తప్పకుండ తగులుతుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. ఓట్ల కోసం హరీష్ రావు ఉద్యోగుల జీవితాలు ఫణంగా పెట్టి ఎన్నికల కోడ్ ఉండగా ఎలా సమావేశం పెడతారని మండిపడ్డారు .హరీష్ రావు కొంత మంది అధికారులతో కలిసి అమాయకులైన చిరు ఉద్యోగులను బెదిరించి, ప్రలోభ పెట్టి, బలవంతంగా సమావేశానికి పిలిపించి సస్పెండ్ కు కారణమయ్యారన్నారు. గతంలో కూడా మెజారిటీ ఓట్ల కోసం కొంత మంది అధికారులతో ఎన్నికల రోజు దొంగ ఓట్లు వేయించుకున్నాడని, లక్ష ఓట్ల మెజారిటీ ఓ బోగస్ అన్నారు. ఉద్యోగులరా హరీష్ రావు ట్రాప్ లో పడి మోసపోవద్దన్నారు. ఈ 106 మంది ఉద్యోగుల సస్పెండ్ తో రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లాకు చెడ్డపేరు తెచ్చారని హరీష్ రావు పై మండిపడ్డారు. ఈ సస్పెండ్ కారణమైన హరీష్ రావు బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజారిటీ తో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, నాయకులు ఏనుమట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలి

## - ఏ. ప్రదీప్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

## - ఎస్ చందనఅదనపు జూనియర్ సివిల్ జడ్జి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి







డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం లోని హక్కులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ కోరారు. శనివారం మండల పరిధిలోని జనంపల్లి లోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల/కళాశాల లో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు బాలికలకు చదువుకునే అవకాశం లేదని , స్వాతంత్రానంతరం భారత రాజ్యాంగం లో కల్పించిన ప్రాథమిక హక్కుల ప్రకారం ప్రతి భారతీయుడు చదువుకునే అవకాశం కల్పించారని ఆయన తెలిపారు. ముఖ్యంగా బాలికలకు ఉచిత విద్య అందించాలని నిర్ణయించారని దానిని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలికలు చదువు తప్ప మరే ఆలోచన లేకుండా భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. నేటి విద్యార్థులు, యువత ఆన్ లైన్ లో అవసరం లేని వాటి జోలికి వెళ్ళి, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే పుస్తకాలతో పాటు దేశ నాయకుల జీవిత చరిత్రను, కరెంట్ ఎఫైర్స్, జనరల్ నాలెడ్జ్ లాంటి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చెప్పినట్లు కలలు కనండి, ఆ కాలంలోనే నిజం చేసుకోండని ఆమె విద్యార్థులను కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి మజీద్, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, ప్యానల్ %డ%రిటైనర్ న్యాయవాదులు మామిడి వెంకట్ రెడ్డి ,దంతూరి సత్తయ్య, డేవిడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు స్వామి, సీనియర్ న్యాయవాది జగతయ్య, బార్ అసోసియేషన్ కల్చరల్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, పాఠశాల/కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ స్మిత మేడం, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీఫ్ , కళాశాల అధ్యాపకుల పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

చేర్యాల(మద్దూరు)ఏప్రిల్ 13 అక్షిత ప్రతినిధి:

మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సలాక్ పూర్ గ్రామ శివారులోని ఒక పశువుల పాకలో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై, శనివారం సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మరియు మద్దూర్ ఎస్ ఐ యూనస్ అహ్మద్ అలీ సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై రైడ్ చేసి 6 గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 70,000/- రూపాయల నగదు మరియు 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.



నిందితులది సలాకాపూర్ గ్రామ వాసులేనని వారిలో కాసు ఇన్నారెడ్డి, విరుపాక మహేందర్ రెడ్డి,యిన్నం దినేష్,ఇరువ రంజిత్ రెడ్డి, మామిడి గోపికృష్ణ,దేవీ భూపాల్ ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట జూదం ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# హక్కులు, బాధ్యతలు టీఎస్ యుటిఎఫ్ రెండు నేత్రాలు



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే కాదు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రెండు నేత్రాలు అని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. సంఘం 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేశారు.అనంతరం రామన్నపేట మండలం వనరుల కేంద్రం ఆవరణలో మహనీయుల మాసం సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్ముల సేవలు మరువలేనివని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వి.శ్రీధర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారు చేసిన పోరాటాలు ఆదర్శనీయమని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్ అన్నారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు జనపాల కిషన్, చైతన్య భారతి, శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది భిక్షం, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీలో పలువురి చేరికలు

చేర్యాల,ఏప్రిల్ 13 అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో కొమురవెల్లి, మద్దూరు మండలాలకు చెందిన పలువురు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐలో చేరగా వారికి జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన పార్టీ నాడు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దున్నేవాడికే భూమి దక్కాలని 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి 4500 మంది కమ్యూనిస్టులు రక్త తర్పణం చేసిన ఘనమైన చరిత్ర సిపిఐకే ఉందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నియంత, దొరల పాలనకు చరమగీతం పాడి, ప్రజా సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సిపిఐ మిత్రపక్షంగా నిలబడి మార్పు కోసం కృషి చేసిందని గుర్తు చేశారు.సీపీఐలో చేరిన వారిలో పుల్లూరి మంజుల, తుప్పతి రాజు, తుప్పతి చిన్న రాజు, రమేష్, కృష్ణ, బాల రాజు, అనిల్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి, అందె బాబు, జింకల బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవం

నాంపల్లి, అక్షిత న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ కలిగి హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అని అన్నారు.ఎన్నికల కోడ్ ముగియగానే ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు చేపట్టాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చెరువు పూడిక పనులు వేగంగా చేపట్టాలి






## నర్సరీలను పరిశీలించిన ఎంపిడిఓ శర్మ

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామములోని చెరువు పూడికతీత పనులను శనివారం ఎంపిడిఓ ఎం. శేషగిరి శేషగిరిశర్మ సందర్శించి తనిఖీ చేశారు. ఎండ తీవ్రత ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున పని జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు నీడ కొరకు షెడ్, త్రాగునీరు, మెడికల్ కిట్ ఏర్పాటు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి ప్రతిరోజు 300 రూపాయలు వేతనం పడేవిధంగా కొలతల ప్రకారం పనిచేయాలని కోరారు. ఉదయం తొందరగా వచ్చి పని చేయాలని కోరారు. ఆయన వెంట మండల పంచాయతి అధికారి పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత ఉన్నారు. నీటి సమస్య లేకుండా వ్యవసాయ బోరుబావి నుండి నీటిని పైపులైను ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా నీటిని అందిస్తున్న తీరుని ఎంపీడీఓ, ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. అదేవిధంగా హరితహారం నర్సరీని పరిశీలించి ఎండి పోయిన మొక్కల కవర్ల స్థానంలో విత్తనాలు వేసి మొక్కలు పెంచాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతి అధికారి పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత ఉన్నారు.

# బీపీ మండల్ కృషి మరవలేనిది

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల్ వర్ధంతి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

బీసీలను పట్టిపీడిస్తున్న పేదరికం,వెనుకబాటు తనం నుంచి వారిని బయట పడేసే ప్రయత్నంలో బీపీ మండల్ చేసిన కృషి మరవలేనిదని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ 42వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేంద్రంలో బీసీలకు రిజర్వేషన్ల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడన్నారు. మండల్ కమిషన్ లోని 40 సిఫారసులను పూర్తిగా అమలులోకి కి తెచ్చి బీసీల సమగ్రాభివృద్ధికి పాటు పడినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అన్నారు. మండల కమిషన్ రిపోర్ట్ లో కేవలం రెండు సిఫార్సులు



మాత్రమే ప్రభుత్వం అమలు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్ళైనా మిగిలిన సిఫారసులు అమల్లోకి రాకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, ఏమ్మా ర్పిఎస్ నాయకులు పెదమాం వీరాస్వామిలున్నారు.

# కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

పార్లమెంట్ ఎన్నికల వేళ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు విష్ణు మరియు యువనాయకుడు వంశీగౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

